DON'T LET YOUR MONEY IDLE
Invest in
TRADERS'
INVESTMENT TRUST
Most paying proposition
Write for particulars:
SARUPCHAND & Co., LTD.,
P. B. No. 1255, Bombay.

ఆంధ్రపత్రిక.

"SCABIOL"
A SOVEREIGN REMEDY FOR ALL SKIN DISEASES.
స్కేబియాల్
తీట, ఉష్టపుగడ్డలు, మొటిమ, మున్నగు సకల చర్మవ్యాధుల నివారణకు అసమానమయినది. అంతట దొరకును. తయారుచేయువారు:
డి మధుర కాటేజ్ ఇండస్ట్రీస్,
80, దానప్పమొదలి వీధి, మధుర.

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | SATURDAY. | 11th August, 1945. | No. 112. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

విశ్రాంతిగా కూర్చొనడానికి ఇది సమయం కాదు

ప్రజలను కూడదీసుకొని, కట్టుబాటుతో భవిష్యత్సమరాలకు సన్నద్ధులుకావాలి

ఆగస్టు 9 ఉత్సవాలు : పటేల్ ప్రభృతుల ప్రబోధాలు

చారిత్రాత్మకమైన 'ఆగస్టు 9' ఉత్సవాలు, స్వాతంత్ర్యవారోత్సవాలు దేశం నలుమూలలా సమధికోత్సాహంతో ప్రారంభమైనాయి.

సేవాగ్రాం, బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, కరాచీ, అహమ్మదాబాద్, పూరత్, బెల్గామ్, పూనా, నాగపూర్, మధుర, చెన్నపట్నం- ప్రతిచోట నిన్నను ప్రభాతఫేరీలూ, పతాక వందనాలూ, ప్రముఖుల ప్రసంగాలూ జరిగాయి.

ఝాన్సీ, మీరట్ జిల్లాలలో స్వాతంత్ర్యవారోత్సవాల సందర్భంలో ఉత్సవాలూ, ఊరేగింపులూ, సభలూ, సమావేశాలూ జరుగరాదన్ని నిషేధంఉన్నది. రాష్ట్రపతి ఆదేశానుసారం ఆ జిల్లాలలోని కాంగ్రెస్‌వారు అక్కడ ఉత్సవాలు నిలిపివేశారు.

ఫూర్నీ, మహారాన్‌పూర్ జిల్లాల అధికారులు కూడా ఉత్సవాలను నిషేధించారు. మధురలోనూ, నాగపూర్‌లోనూ అక్కడొక ఏడుగురూ, ఇక్కడొక ఏడుగురూ అరెస్టయారు.

ఆశాభంగానికి ఆస్కారం లేదు

సేవాగ్రాంలోని గాంధిచౌక్‌లో జరిగిన సభలో ఆచార్య వినోబాభావే ఇట్లా ఉపన్యసించాడు: ఆగస్టు ఉద్యమం విజయం పొందింది. ఆ అగ్నిపరీక్షనుంచి మనం మరింత శక్తితో, మరింత దృఢనిశ్చయంతో బయటపడ్డాం. మనపని ఈ దెబ్బతో ఆఱలేనని, మనమిక తలఎత్తలేమనీ ఆశించిన ప్రభుత్వం ఆశాభంగం పొందింది. మనం ఇక కట్టుదిట్టంగా ఉండి, గాంధిజీ ప్రవచించిన నిర్మాణ కార్యక్రమాన్ని ఆచరిద్దాము. మరొక ఉద్యమం అవసరమైతే, కర్షకులనూ, కార్మికులనూ, విద్యార్థులనూ కూడగట్టుకొని ఐక్యతతో అందులో పాల్గొనాలి.

భయం అనేది ఉండకూడదు. నిర్భయం ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది. ఆశాభంగానికి ఆస్కారంలేదు. నిర్మాణాత్మక శక్తుల నన్నిటినీకూడ దీసి, కట్టుదిట్టం చేసుకొంటే మరొక ఉద్యమం అవసరమే లేకపోవచ్చు.

తర్వాత ఆచార్య వినోబా భావే 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని విశదీకరించాడు. రెండునిమిషాలనేపు నిశ్శబ్ద ప్రార్థనలు చేసినమీదట సభవారందరూ 1942 ఆగస్టు 11 న జంగ్లూ అనే అతడు పోలీసుల కాల్పుల వాతబడినచోటుకు పోయి, అతని స్మృతిచిహ్నానికి పూలదండలు వేశారు.

మహాత్ముడూ, ఇతర ఆశ్రమ వాసులూ కస్తూర్బా కుటీరంలో 24 గంటలసేపు ఊరేగకుండా నూలువడికారు.

సభకు ప్రభుత్వోద్యోగులుకూడా హాజరైనారు. సభ ప్రశాంతంగా జరిగింది.

'విశ్రాంతిగా కూర్చోడానికి ఇది సమయంకాదు'

సర్దార్ పటేల్ ఉద్బోధ

మనం విశ్రాంతిగా కూర్చోడానికి ఇది సమయంకాదనీ, ప్రజలకు సైనమార్గం చూపి, 1942 ఆగస్టు 9 న చేసుకొన్న నిశ్చయం సఫలమయేటట్లు చేయాలనీ, ఈ ఉన్నతాశయ ప్రాప్తికి అవసరమైన శక్తి స్థయిర్యాలను ఒసగవలసినదని భగవంతుణ్ణి ప్రార్థించాలనీ సర్దార్ వల్లభాయ్ పటేల్ బొంబాయిలో ఉపన్యసిస్తూ అన్నాడు.

త్రివర్ణపతాక వందనం జరుపుకూ సర్దార్ పటేల్ ఇట్లా అన్నాడు: మన ఆశయానికి ఈ పతాకం ఒక చిహ్నం మాత్రం. ఈ పతాకకు మనం వందనం చేస్తున్నామంటే అది కేవలం భక్తివల్ల మాత్రమే కాదు. 8 సంవత్సరాల క్రితం మనం చేసుకొన్న నిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తున్నామన్న మాట.

గతించిన మూడేళ్ళల్లో ఎందరో దేశభక్తులు ప్రాణాలను బలిగావించారనీ, మరెందరో ప్రభుత్వ నిర్బంధవిధానానికి గురవి హింసపడ్డారనీ, ఇంకా ఎన్నో వేలమంది బందిఖానాలలో మగ్గుతున్నారనీ, వారందరూ విడుదలై, కాంగ్రెస్ మళ్ళీ యథాప్రకారం పనిచేయగలిగేవరకూ మనకు స్వేచ్ఛవచ్చినట్లు కాదనీ సర్దార్ పటేల్ అన్నాడు.

కాంగ్రెస్‌వారందరూ రాష్ట్రపతి నిర్దేశించిన ప్రకారం కట్టుబాటులకు లోనై ప్రవర్తించాలనీ, అధికారులతో ఘర్షణలు రాకుండా చూసుకోవాలనీ, కాంగ్రెసుపై నిషేధం ఇంకా అట్లాగేఉందనీ, దేశం ఇంకా దాస్యబంధనాల్లోనే చిక్కుపడి ఉన్నదనీ సర్దార్ పటేలు హెచ్చరించాడు.

బొంబాయి కాంగ్రెసు ప్రముఖులు నగిన్దాస్ మాస్టర్, మంగల్‌దాస్ పక్వాసా, జీవరాజ్ మెహ్తా, ఎం. డి. డి. గిల్డర్, ఎస్. కె. పాటిల్ సభలో పాల్గొన్నారు.

రాజకీయంగా హింసలకులోనైన వారి సంసారాలకి భృతి ఏర్పాటుచేసే నిమిత్తం, గాంధిజయంతి నిమిత్తం, మహాదేవదేశాయ్ స్మృతిచిహ్నానిమిత్తం నిధులు వసూలు చేయడం ప్రారంభమైంది.

స్థానిక పత్రికలు ఫ్రీప్రెస్ జర్నల్, వందేమాతరం, జన్మభూమి స్వాతంత్ర్య వారోత్సవ ప్రత్యేక సంచికలను ప్రచురించాయి. 1942 ఆగస్టు 9 తర్వాత ఈ మూడేళ్లల్లోనూ జరిగిన వివిధ విషయాలను సచిత్రంగా ప్రచురించాయి.

విపణివీధులూ, విద్యాసంస్థలూ, ఇతర కూటములూ మూసివేసి ఉన్నాయి.

భవిష్యత్స్వాతంత్ర్య సమరాలకు సిద్ధపడాలి

ఆచార్య కృపలానీ హెచ్చరిక

ప్రజలు కట్టుదిట్టంగా కూడదీసుకొని భారత స్వాతంత్ర్యంకోసం భవిష్యత్తులో జరుగనున్న సమరాలకు సన్నద్ధులం కావ

2 వ పేజీ చూడుడు



అమెరికాలో ఆటంబాంబును తయారుచేయు యంత్రాగారము

సంధికి జపాన్ సన్నాహం?

టోకియోలోని సోవియట్ రాయబారితో జపాన్ విదేశాంగమంత్రి ఆలోచన

ఏక్షణంలో అయినా ప్రధానప్రకటన వెలువడవచ్చు

లండన్, ఆగస్టు 9 : జపాను విదేశాంగమంత్రి టోగో రేపు జపానులోని రష్యా రాయబారి జాకబ్ మాలిన్‌ను చూస్తారని జపానువార్తా సంస్థ ప్రకటించింది.

మంచూరియా సరిహద్దున రష్యన్ ఫిరంగులు మోగిపోతూ ఉన్నవి. నాగసాకీ ఆటం బాంబుకు అహుతి అయిపోయింది. జపాను మీద నాకా, విమానదళాల దాడి నిర్విరామంగా సాగుతూ ఉంది. ఏస్థితిలో "ఏ క్షణంలో అయినా అత్యంత ప్రధానమైన ప్రభుత్వ ప్రకటన వెలువడవచ్చునని" జపాను వార్తా సంస్థలు యావత్తూ నెల్లడించినవి.

ఈ రోజు ఏమి జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేరు అని అమెరికా అగ్రశ్రేణి కార్యదర్శి ఫ్రాంక్‌నాక్స్ పత్రికా విలేఖరులకు చెప్పినారు.

జపాన్ కూ - మిత్రరాజ్యాలకూ మధ్య రాయబారాలు జరుగుతూ ఉన్నవా అని విలేఖరులు ప్రశ్నింపగా ఔనని గానీ, కాదని గానీ వారేమీ చెప్పలేరు.

వెంటనే లొంగిపోవలసిందని లూజాన్‌లోని జపాన్ సేనానికి అచటి అమెరికన్ సేనాని అంత్య సందేశమును అందజేసినట్లు న్యూయార్క్ రేడియో ప్రకటించింది.

మంచూరియా సరిహద్దున సోవియట్ సేనల పురోగమనం

ప్రధాన పారిశ్రామిక కేంద్రములమీద విమానదాడి

ఆటంబాంబుసంగతి తెలియకపూర్వమే యుద్ధంలోదిగ నిశ్చయించింది

మాస్కో, ఆగస్టు 9 : నేడుదయం సోవియటు సేనలు మంచూరియా సరిహద్దును విస్తారమైన రంగంలో దాటినవని మాస్కో రేడియో ప్రకటించింది.

సోవియటు సేనలు జపాన్ ప్రాంతంలోకి తొమ్మిదిమైళ్లు చొచ్చుకొని వెళ్లినట్లున్నా, మంచేలీ అనే రైలుస్టేషనును, డలై-నార్ అనే పట్టణమును ఆక్రమించినట్లున్నా కూడా మాస్కో రేడియో ప్రకటన తెలుపుతూ ఉన్నది.

ఖబరావస్క్ ప్రాంతంలో అముర్, డిస్సూరీనదులను అనేకచోట్ల రష్యన్ సేనలు దాటినవి. సోవియట్ విమానాలు, మంచూరియా రైల్వే జంక్షన్స్ హార్బిన్, బాంగ్‌కాన్, కిరిన్‌ల మీదనూ, రషిన్ రేవు మీదనూ దాడి చేసినవి.

అముర్, ఉస్సూరీలు ఒకే నదికి చెందిన రెండుపాయలు. ఈ నది మంచూరియా తూర్పు సరిహద్దును అనుకొని ప్రవహిస్తూ సాఖలిన్‌కు ఎదురుగా సముద్రంలో కలుస్తుంది.

డలైనార్ మంచూరీకి దక్షిణంగా మంచూరియా రైల్వేలైను మీద ఉంది. హార్బిన్ గొప్ప పారిశ్రామిక నగరం. వ్లాడివాస్టాక్‌కు పశ్చిమోత్తర దిశగా మూడువందలమైళ్ల దూరంలో ఉంది. కిరిన్ కూడా గొప్ప పారిశ్రామిక పట్టణం. ఇది వ్లాడివాస్టాక్‌కు పశ్చిమంగా మూడువందలమైళ్ల దూరాన ఉంది.

సోవియట్ సేనలు శుక్రవారం జపాను ఉత్తర దీవిమైన కారఫూతోపై దండయాత్ర ప్రారంభించినట్లు జపాన్ వార్తా సంస్థ ప్రకటించింది. సాలిన్ దీవి ఉత్తరభాగం రష్యాకందే ఉంది.

రష్యన్ సేనలు ఎవరి నాయకత్వాన పోరాడుతూఉంటే, సేనానులు ఎవరు అయింది మూ సైనిక ప్రకటన తెలుపుట లేదు. మే 15 న వెలువడిన ఆఖరు సైనిక ప్రకటనలో "అన్ని రంగములలోనూ జర్మన్ ఫైదీల లొంగుబాటు పూర్తిఅయిందని" మాత్రం ఉన్నది. ఆ తరువాత సైనిక ప్రకటన లేదు.

ప్రాచ్యరంగానికి సేనల మార్పు కొనిగ్స్‌బర్గ్ యుద్ధం జరుగుతూఉన్న రోజులలోనే ప్రారంభమైంది అనీ, మార్షల్ జుకాఫ్ ప్రాచ్యయుద్ధ సేనానిగా నియమింపబడవచ్చునని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ప్రాచ్యయుద్ధ వ్యూహం రష్యా ప్రసేశానికి అనుగుణంగా మార్పు చెందుతూ ఉంది.

పసిఫిక్‌లోని జనరల్ మెకార్థర్ సేనలకూ రష్యన్ సేనలకూ సంబంధం ఏర్పడింది. ఇందుకు అనుగుణంగా దాదాపు ఆరుమాసాలక్రితం మెకార్థర్ కార్యాలయం యావత్తు వ్యూహయాత్రైంది.

రష్యా, ఆటంబాంబు సంగతి తెలియకముందే జపాన్‌మీద యుద్ధం ప్రకటింప నిశ్చయించినట్లు అమెరికా అగ్రశ్రేణులు నేడు ప్రకటించినారు.

సోమవారం నాడు మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు టోకియో రేడియోద్వారా జపాన్ ప్రజలు స్వయంగా ప్రపంచానికి అత్యంత ప్రధానమైన ఒక సందేశం ఇవ్వనున్నారనీ, ప్రపంచప్రజలు అందరూ ఆ సమయంకొరకు కాచుకొని కూర్చుండి ఆ సందేశాన్ని వినవలసిందనీ టోకియో రేడియోలో ఇవ్వాళ చెప్పారు.

ఈవార్తను అమెరికాలోని ఒక బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ విన్నది.

స్టాలినుకు చంకైషేకు సందేశం

లండన్, ఆగస్టు 9: స్టాలినుకు చాంకైషేకుగారు నేడు యీ క్రిందిరీతిగా ఒక సందేశమును సంపరని చుంకింగు రేడియో ప్రకటించింది.

జపాను యిప్పటికే నిస్త్రాణావస్థలోనికి వచ్చింది. ఈసమయంలో రష్యా తన అపార సైనికబలంతో జపానుపై యుద్ధమును ప్రకటించుటవల్ల జపాను పూర్తిగా అస్తమించగలదు. అందుకులంగా ఆసియా ఖండమునకు స్థిరమైన శాంతి చేకూరగలదు.

ఈ జాతీయ పోరాటమే మన విజయహేతువు

ఆంధ్రదేశంలో కమ్యూనిస్టుల కృత్యాలు : విచారణకు కమిటీ నియామకము

ఏలూరుసభలో ప్రకాశంగారి సింహావలోకనము

ఏలూరు, ఆగస్టు 8: ఈ సాయంత్రం బ్రహ్మాండమైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఆంధ్రదేశంలో ఇటీవల కమ్యూనిస్టు చర్యలవలన కలిగిన పరిస్థితులను ప్రస్తావించారు. పంతులుగారుచేసిన దీర్ఘోపన్యాస క్రమంలో యీ విషయమై ఇలా చెప్పారు:

"నా అహింస జాతీయపోరాటానికి సంబంధించినది. అన్ని సందర్భాలలో కూడా కొట్టితే పడి ఊరుకోవాలనే తత్వం వాణ్ణి కాదు - ఈ రోజున కూరగాయల బజారువెళ్లి అక్కడ జరిగిన సంఘటనలనుగురించి విన్నాను. తలలపైన దెబ్బలు తిన్నవారిని చూచాను. ఆ దెబ్బలు ప్రభుత్వంవారి లాఠీలవలనగాక మనవాళ్లవల్లనే తగిలినవని చింతిస్తున్నాను. నేను కమ్యూనిస్టులను విరోధులుగా భావించను. కాని మన రాష్ట్రంలో పరిస్థితులు యిలా ఉండటం గమనించి మద్రాసులో మిత్రులైన కొందరు కమ్యూనిస్టు నాయకులతో ప్రస్తావిస్తే కమ్యూనిస్టులను వారి త్రోవను వారిని పోనీయండని ఆ మిత్రులు అన్నారు. వాళ్ల త్రోవనివాళ్లు పోతూంటే యితరులకేం బాధ? కాని దేశంలో చాలా గడ్డు పరిస్థితులు కనిపిస్తున్నవి. కమ్యూనిస్టు మిత్రులకు ఒక్కటే సలహా చెబుతున్నాను "మీహద్దు మీరకండి" అంటున్నాను. ఈవిధంగా తలకాయలు బద్దలవటం చరిత్రలో పోట్లు యెందుకు జరుగుతున్నవో అర్థమవటంలేదు. ఈవిధమైన కృత్యాలు జరుగుతూంటే ఈ మేజస్ట్రేట్లు పోలీసులు ఏమైపోయారు?

కాంగ్రెసు మిత్రులకు సలహా ఏమంటే కమ్యూనిస్టు తప్పుచేస్తే మీరూ తప్పుచేయకండి అంటున్నాను. కాంగ్రెసు 25 ఏండ్ల అగ్నిపరీక్షకు నిలచింది. ఈపరీక్షకు నిలవకపోతే. ఇవటి సంఘటనలన్ని సిమ్లాలో నేవల్ల భాయిపటేలుకు తెలిసినవి. మొన్నవారిని కలుసుకున్నపుడు యీ విషయాలన్నింటినిగూర్చి రిపోర్టు సంపమన్నారు. రిపోర్టు తయారుచేసి పంపేందుకు కమిటీ వేయబోతున్నా"నని ప్రకాశంగారు చెప్పారు.

మాగంటి బాపినీడు, పోదూరి పేర్రాజు వారణాసి పద్మనాభంగార్లను ప్రకాశంగారు కమిటీగా నియమించగా సభవారు ఆమోదించారు.

అనంతరం ఉపన్యసిస్తూ వెంటనే చేయవలసిన పనులనుపంతులుగారు వివరించారు. మహమ్మదీయులలో జాతీయప్రబోధం కలిగించి జాతీయపక్షం ముస్లిం అభ్యర్థులకే ఎన్నికలలో జయం కలిగేలాను పాటుబడవలెనన్నారు. ఈ సారి త్వరలోనే జరుగనున్నవంటున్న కేంద్రరాష్ట్రీయ ఎన్నికలలో మనకు బహుశా ఎవరూ ప్రత్యర్థులే ఉండరు. అయినా అప్రమత్తులమై పనిచెయ్యాలని హెచ్చరించారు.

తొలుత ఉపన్యసిస్తూ ప్రకాశంగారు గతించిన మూడేండ్ల సంఘటనలను సింహావలోకనంచేశారు. ఇతరులెలా భావించినా నేనుమట్టుకు జయంత్వరలోనే లభిస్తుందని నమ్ముతున్నానన్నారు. దేశంలోనే ద్రోహులు తయారైనందుకు, సర్కారు సహాయంతో కొందరు పార్టీలు లేవనెత్తినందుకు, అన్నటికన్నా దౌర్భాగ్యం కాంగ్రెసులో ఉండినవారే యీ పార్టీలలోచేరి నాయకత్వం వహించినందుకు పంతులుగారు విషాదపడ్డారు. ఇటీవలి సిమ్లా సభావృత్తాంతము ప్రస్తావించారు.

"1942 ఆగస్టు మొదలుకొని దేశం కార్చిచ్చులాగా మండిపోయింది. మనకు విజయం లభించనూనానికి ఈ జాతీయ పోరాటమే కారణము" అని ఘంటాపథంగా ప్రకాశంగారు నెల్లడించారు.

ఈ బహిరంగసభ యువజన సంఘ ఆవరణలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు వీరమాచనేని వేంకట నారాయణగారి అధ్యక్షతన జరిగింది. వేలాది జనం సభకు వచ్చారు. మూల్పూరి చక్రమ్మగారు ప్రార్థనచేసిన తర్వాత జిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీ జాతీయ ముస్లిం సంఘమున్నను ప్రజాసంస్థలనేకం పంతులుగారిని సన్మానించారు. వీరమాచనేని వెంకట నారాయణగారు సభను ఉపక్రమిస్తూ మూడేళ్ళ అనంతరం దర్శనమిచ్చిన పంతులుగారికి స్వాగతంపలుకుతూ స్వర్గస్థులైన జిల్లా నాయకులు దండు నారాయణరాజు, వడ్లమాని లక్ష్మీనరసింహం, మాజేటి రామచంద్రరావు మున్నగువారికి జోహారు లర్పించారు.

అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ 1942 అగస్టు 8 భారతేతిహాసంలో పర్వదినమన్నారు. గాంధీజీ నాయకత్వాన జరుగుతూవచ్చిన స్వరాజ్య సమరక్రమం వివరించారు. కాంగ్రెసుకు యీ తీరుణంలో ఎంతటి విజయం లభించింనో, దాని ఆంతర్యమేమిటో తెలిపి కాళేశ్వరరావుగారు యశస్కాయులైన దేశనాయకులను స్మరించారు.

సభ ముగిసేసందు కొందరు "క్విట్ మార్కెటు జోన్‌జోన్" అని కేకలువేశారు. ఎవరో ఒకరు అసభ్యంగాకూడా అరిచారు. ఈ విధంగా అల్లరి చేయడము, అసభ్యంగా మాట్లాడడము జాతీయ గౌరవప్రతిష్ఠలకు భంగకరమని ప్రకాశంగారు మందలించారు. సభ ఉత్సాహవంతంగా ముగిసింది.

రాత్రి వీ. వెంకటనారాయణగారు ప్రకాశంగారికిని, కాళేశ్వరరావు ప్రభృతులకునువిందుచేశారు. పంతులుగారు 9ఉదయం మెయిలులో విశాఖపట్నంవెళ్లారు.

మంచూరియా సరిహద్దున సోవియట్ సేనల పురోగమనం

ప్రధాన పారిశ్రామిక కేంద్రములమీద విమానదాడి

ఆటంబాంబుసంగతి తెలియకపూర్వమే యుద్ధంలోదిగ నిశ్చయించింది

మాస్కో, ఆగస్టు 9 : నేడుదయం సోవియటు సేనలు మంచూరియా సరిహద్దును విస్తారమైన రంగంలో దాటినవని మాస్కో రేడియో ప్రకటించింది.

సోవియటు సేనలు జపాన్ ప్రాంతంలోకి తొమ్మిదిమైళ్లు చొచ్చుకొని వెళ్లినట్లున్నా, మంచేలీ అనే రైలుస్టేషనును, డలై-నార్ అనే పట్టణమును ఆక్రమించినట్లున్నా కూడా మాస్కో రేడియో ప్రకటన తెలుపుతూ ఉన్నది.

ఖబరావస్క్ ప్రాంతంలో అముర్, డిస్సూరీనదులను అనేకచోట్ల రష్యన్ సేనలు దాటినవి. సోవియట్ విమానాలు, మంచూరియా రైల్వే జంక్షన్స్ హార్బిన్,

(2 వ పేజీ చూడుడు)

క్వాంటంగు జపాను సేనపై రష్యను దండయాత్ర

లండను, ఆగస్టు 9: 40 ఏండ్ల క్రిందట 1905 సం॥ ఆగస్టు 9-వ తేదిని ఇంగ్లండులో రష్యను రాయబార వర్గ మొకటి జపానుతో యుద్ధం చాలించుకొని సంధి చేసికొనే విషయమై రాయబారములను జరిపియుండెను. ఆ రాయబారముల ఫలితంగా అప్పుడు 40 ఏండ్ల క్రిందట రష్యనులు మంచూరియాను భాగచేసి జపానుకి ఇచ్చివేశారు. సాఖాలిను దీవిలోని ఉత్తర భాగమును కూడా వదులుకొన్నారు. పోర్టు ఆర్థరు రేవును కూడా జపానుకి యిచ్చివేశారు. కొరియా రాజ్యము జపానుఏలుబడి క్రిందనే ఉండుటకు ఒప్పుకొన్నారు.

నేడు తిరిగి 40 ఏండ్ల తర్వాత అదే ఆగస్టు 9 తేదిని (9-8-1945) జపానుపై రష్యా యుద్ధం ప్రకటించింది. 40 ఏండ్ల క్రిందట జపానుకు విడిచిపెట్టిన ప్రదేశములను తిరిగి రష్యా రాబట్టుకొనుటకై యీ యుద్ధమును ప్రకటించింది.

జపాను యుద్ధం పూర్తి కాబోవుచున్న యీ సమయంలో జపానువారి ఆక్రమణలో నున్న ప్రాంతాలను రాజ్యాలను తాను ఆక్రమించుకొని భద్రపరచుకొనుటకై రష్యా ఇప్పుడు ఆఖరుఘట్టంలో జపానుపై యుద్ధం ప్రకటించినదని అర్థము చెప్పుటకు వీలులేదు.

మంచూరియాలో జపానువారి క్వాంటంసైన్యము 5 లక్షలవరకు చేర్చబడి ఉన్నది. అనగా 25 డివిజనుల సేన అక్కడకలదు. ఇదిగాక, మరొక 5 మొదలు 10 డివిజనుల జపానుసేన చైనా బాయవ్య ప్రాంతంలో ఉంది. జపానువారి పెద్ద విమానదళమంతయును యీ క్వాంటంగు సైన్యముఉన్న ప్రాంతంలోనే ఉంది. అందువల్ల రష్యను లిప్పుడు సరాసరి మంచూరియా విడుదుకదండెత్తి అనటవున్న జపానువారి క్వాంటంగు సేనలపై బడుచున్నది.

(2 వ పేజీ చూడుడు)

దీని పేరు జ్ఞాపకము చేసుకొనుడి

'క్యెప్లర్' అను పేరు జ్ఞాపకము చేసుకొనుడి. అది కాడ్ లివర్ ఆయిల్ అండ్ మాల్ట్ ఎక్స్‌ట్రాక్ట్. అన్ని రకములలో అది శ్రేష్ఠమైనది. ఇప్పుడైతే దీనిదొరకు ఓడలలో స్థలము లేదు గాని 'క్యెప్లర్' తిరిగి దొరకు కాలము వచ్చును. అది ఎదుగుచున్న పిల్లలు పుష్టిగాను బలముగాను ఎదుగునట్లున్న కాయిలా పడి స్వస్థపడుచున్నవారు సంపూర్ణఆరోగ్యము పొందునట్లున్నసహాయకరమే

'క్యెప్లర్' బ్రాండ్

కాడ్ లివర్ ఆయిల్ అండ్ మాల్ట్ ఎక్స్‌ట్రాక్ట్

బరోజ్ వెల్‌కం అండ్ కంపనీ లండన్ (ఇంగ్లాండ్ అండ్ బొంబాయి

BURROUGHS WELLCOME & CO., LONDON (ENGLAND) & BOMBAY
(The Wellcome Foundation Ltd.)

గంటల పంచాంగం

పార్థివ సం॥ శ్రావణ శు॥ తృతీయ
1945 సం॥ ఆగస్టు 11 శనివారం
శ॥ తృతీయ ఉ 8-0 ఉ ఘ రా 2-19 వర్జ్యం ఉ 8-8 మొ 9-52 కు.
శు॥ చవితి ఆగస్టు 12 ఆదివారం
ఆ॥ చవితి ప 9-24 హ తె 4-32 వర్జ్యం ప 11-27 మొ 1-12 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ శ్రావణ శు॥ తృతీయ
శనివారము

మధ్య ప్రాచ్య సమస్యలు

'ఒకరి అదుపు ఆజ్ఞలలో ఉండే రోజులు గతించినవి. వెనుకటి వలెనే ఇకమీదట కూడా మా మీద అధికారం చలాయించగలము అనీ, మమ్ములను స్వప్రయోజనమునకు వినియోగించుకోగలమనీ ఇతరులు భావించుతూ ఉంటే వారు పొరబాటుపడుతూ ఉన్నారు. గతంగతమే. పూర్వం మాదిరి మున్ముందుకూడా మమ్ములను వినియోగించుకోడానికి గాని, మా పై అధికారము చెలాయించడానికిగాని ఎవ్వరికీ సాధ్యంకాదు.'

అరబ్ రాజ్యాల సమితి ప్రధాన కార్యదర్శి అజాంబే అన్న మాటలివి. మధ్యప్రాచ్య దేశీయులందరి మనోభావములు ఇదే విధముగ నున్నవనుటకు సందేహములేదు. జాతీయాభిమానము విపరీతము పెరిగిపోయినది. స్వాతంత్ర్యవాంఛ గాఢమైనది. మధ్యప్రాచ్యమున విభిన్న రాజకీయ, సాంఘిక వర్గముల నాయకులతో ఆర్థిక రాజకీయ సాంఘికసమస్యల చర్చించిన ప్రముఖ అమెరికా రాజ్యాంగ వేత్త వెండలు విల్కీ గారు నూ, రెండు సంవత్సరముల క్రితము ఈ జాతీయాభిమాన పెంపును గురించి తత్ఫలితముగ మున్ముందు రానున్న ప్రమాదములను గురించి తెలిపియుండిరి.

దాదాపు పది సంవత్సరముల క్రితము జరిగిన ఆంగ్లో - ఈజిప్షియన్ ఒడంబడికను కాలానుగుణముగ మార్పు చేయవలసిన దని, ఈజిప్టు సంపూర్ణ స్వాతంత్ర్యమును గుర్తించి, దేశమండలి ఆక్రమణార్థమున్న బ్రిటిష్ సైనిక దళముల ఉపసంహరించుకొనవలసినదనీ ఈజిప్టు ప్రధాని నక్రాషీపాషా బ్రిటిష్ ప్రభుత్వమును గతవారము కోరియుండెను.

యూరపుయుద్ధము ముగిసిపోయినది కనుకను, ప్రాచ్య యుద్ధము దాదాపు ముగింపు దశకు వచ్చినది కనుకను, 1942 జనవరి 29 న రష్యా, బ్రిటన్ లతో తాను చేసుకొనిన ఒడంబడికను మార్పుచేసి ఆ ఒడంబడిక ప్రకారము ఇరాన్‌లో ఉన్న బ్రిటన్ రష్యాసేనలను ఉపసంహరించుకోవలసినదని ఇరాన్ ప్రభుత్వము బ్రిటన్ రష్యా ప్రభుత్వములను కోరియున్నది. ఇరాన్ కోరికను మన్నించుటకు బ్రిటన్ రష్యా ప్రభుత్వములు అంగీకరించినవి. కాని సేనల ఉపసంహరణ తేదీ నిర్ణయం జరుగలేదు. 1942 ఒడంబడిక ప్రకారము తగువులాట ముగిసిన ఆరునెలలలోగా మిత్రసేనల నిష్క్రమణము జరుగవలసియున్నది. యూరపుయుద్ధము ముగింపు తేదీయా, జపాన్ యుద్ధపు ముగింపు తేదీయా అన్నది స్పష్టముగా లేకపోయినను, యూరపు యుద్ధం ముగిసిన అనంతరము ఆరు నెలలలోగానే మిత్రసేనలు తమ దేశమునుంచి వదలి పోవలెనని ఇరాన్ ప్రభుత్వము తలంచుచున్నది.

రష్యా 1921 లో ఇరాన్‌తో గావించుకొనిన ఒడంబడిక లోని 6 వ షరతును పురస్కరించుకొని ఇరాన్‌ను ఆక్రమించుకొనినది. ఆ షరతు ననుసరించి కూడా రష్యా తన అవసరము తీరి తనకు ఏర్పడిన ప్రమాదము తొలగిపోయిన తరువాత, తన సేనలను పర్షియానుంచి ఉపసంహరించుకొనవలసియే యున్నది. కాని ఇంతకాలంలో అది జరుగవలెను అనే నిబంధన ఏమీ లేదు. అంత మాత్రమున రష్యా చిరకాలము తన సేనలను పర్షియాలో ఉంచుటకు వీలు లేదు.

నేడు గాకున్న రేపైనను పర్షియా, ఈజిప్టు సమస్యలు పరిష్కారమై తీరవలెను. వీటితో బాటు మధ్య ప్రాచ్యమునకు సంబంధించిన యానత్తు ఇతర సమస్యలు పరిష్కారము కావలసియున్నవి. కనుకనే సిరియా, లెబనాన్‌ల విషయములో "త్రైరాజ్య సంభాషణలు" జరుపుట యుక్తమని బ్రిటన్ సూచింపగా ఫ్రాన్స్ మధ్యప్రాచ్యసమస్యను ఏకముగా అగ్రరాజ్యాలు కలసి ఆలోచించవలెనని తెలిపియుండెను.

ఇరాన్, ఈజిప్టు, సిరియా, లెబనాన్ ఇత్యాది సమస్యలు మరెంతో కాలము పరిష్కారము గాకుండ ఉండజాలవు. "ఒకరాత్రి తలదాచుకొనుటకు జాగా ఇవ్వమనికోరి, మొత్తం ఇల్లునంతట్నీ స్వాధీనము చేసుకొనుటకు జరిగిన ప్రయత్నముల అనుభవం చాలా ఉన్నది. సహకారమే కావాలీ అంటే అందుకు మేము ఎప్పుడూ సిద్ధమే" అని ఈ మధ్యనే ఒక ప్రముఖ అరబ్ నాయకుడు ప్రకటించి ఉన్నాడు. కనుక ఇంట్లోతిని ఇంటివాసాలు లెక్కపెట్టడం ఇకమీదట ప్రాచ్యఖండంలో పాశ్చాత్యులకు సాధ్యంకాదు. అరబ్బులకు సంపూర్ణమైన, నిర్నిబంధమైన స్వాతంత్ర్యముకావాలి. అట్టి స్వాతంత్ర్య సాధనకు యుద్ధమే అవసరమైతే అందుకు అరబ్ రాజ్యాలు ఆయత్తమగుచున్నవి.

పర్షియా నుంచిన్నీ, ఈజిప్టు నుంచిన్నీ రష్యా బ్రిటన్‌లు తమ తమ సేనల ఉపసంహరించుకొనవచ్చును. కాని అంతటితో ఆ దేశములకు సంబంధించిన సమస్యలు పరిష్కారము నొందజాలవు. పర్షియా అపారప్రకృతి సంపదపై అగ్రరాజ్యము లన్నింటికీ ఆపేక్ష గలదు. పర్షియా నూనెగనులపై అధికారమును సంపాదించుటకు బ్రిటన్, అమెరికా, రష్యాలు పోటీ పడుచున్నవి. కనుకనే మూడవ ప్రపంచసంగ్రామము మధ్యప్రాచ్యమున ప్రారంభమగునని, అమెరికా రష్యాను ఎదుర్కొనవలసివచ్చునని అమెరికన్ సెనెటర్లు పదే పదే హెచ్చరించుచున్నారు. బ్రిటన్, రష్యాలు తమ సేనలను ఉపసంహరించుకొనిననూ, పర్షియా ఆంతరంగిక వ్యవహారములందు జోక్యము కలిగించుకొనుట మానరు.

ఈజిప్టు విషయములో బ్రిటన్ ఒడంబడిక సవరణకు ఎంతవరకు అంగీకరించును అనే ప్రశ్నకూ సంతృప్తికరమైన సమాధానము లభింపజాలదు. ప్రాచ్యఖండమున తన సామ్రాజ్యమును నడుపుకొనసిద్ధముగా లేనంతవరకు, ఈ ఒడంబడికను ఈజిప్టు కోరినలను సంతృప్తి పరిచగల విధమున సవరింపబ్రిటన్ అంగీకరింపదు. సూయజ్ కాలువ బ్రిటన్‌కు అత్యంతముఖ్యమైనది. సూడాన్‌లో ముడిపదార్థములు విరివిగ లభించును. బ్రిటిష్ పరిశ్రమల అభివృద్ధికి ఇవి అత్యంతావశ్యకము. సూయజ్ కాలువ రక్షణార్థము అలెగ్జాండ్రియ బ్రిటన్‌కు కావలసియున్నది. కనుక అచటి సేనలనూ ఉపసంహరించి, అలెగ్జాండ్రియాను ఈజిప్టుపరం చేయడం అనేది సంభవంగాదు.

బ్రిటన్‌లో కార్మిక ప్రభుత్వం ఏర్పడినది గనుకనూ, మిత్రరాజ్యాల యుద్ధకృషికి ఈజిప్టు అధికంగా సాయపడింది గనుకనూ ఈ ఒడంబడిక సవరణ సుసాధ్యమని ఈజిప్టుప్రభుత్వం తలంచవచ్చును. కాని బ్రిటిష్ ప్రధానామాత్యులకు సంబంధించినంత వరకు కన్సర్వేటివ్ పక్షం ఎంతో కార్మిక పక్షమూ అంతే అని లార్డ్ వేవెల్ స్పష్టముగ ప్రకటించియుండెను.

ప్రాచ్య సామ్రాజ్యమును బ్రిటన్ వదులుకొనదు. కనుక ఈజిప్టు స్థితి యథాప్రకారముగానే ఉండును. ప్రాచ్య సామ్రాజ్యములో బ్రిటన్‌కు ప్రధానమైనది ఇండియా. బ్రిటన్ ఇండియాను వదులుకొన సిద్ధపడినరోజున ఈసమస్యలన్నీ అందరికీ సంతృప్తికరముగా పరిష్కారము కాగలవు. గాంధిజీ "క్విట్ ఇండియా" నినాద అంతరార్థం ఇదే.

చీరాలపేరాల పంచాయతులు

ప్రజలకు చేయవలసిన సౌకర్యాలు

చీరాల, ఆగస్టు 7: స్థానిక సంస్థల డెప్యూటి ఇన్‌స్పెక్టరు డి. జ్ఞానఒలివ్ గారు యిటీవల చీరాల పేరాల పంచాయతీ బోర్డులను తనిఖీచేసి నివేదిక పంపారు. రెండుబోర్డులు సమావేశమై ఆ నివేదికను ఆమోదించినవి. 1944-45 సంవత్సరములో యీ బోర్డుల ఆర్థికస్థితి యిలాగున్నది.

చీరాల

ఆదా రు. 51,776-9-1
ఖర్చు రు. 27,677-14-10

పేరాల

ఆదా రు. 34,703-15-5
ఖర్చు రు. 22,704-5-6

రెండు బోర్డుల ఆర్థికస్థితి సుష్టుగా నున్నది. కాని నివేదికను బట్టి పేరాల బోర్డువారు సౌకర్యాలు కలిగించలేదని తెలుస్తున్నది. బస్సు స్టాండులో ఏర్పాట్లు చేయవలెను, ప్రజల సౌకర్యం చూడవలెనని రిపోర్టులో వ్రాశారు.

రెండుబోర్డుల మేరలోను ఉన్నరోడ్ల స్థితి బాగులేదు. రెండుబోర్డులు కలిసి పరిశుభ్రమైన మంచినీటి స్కీముకు ఏర్పరచవలెను. వచ్చే ఎన్నికలలోగా చీరాల బోర్డుకు మరి నలుగురు సభ్యులను, మరి రెండు వార్డులను ఏర్పరచవలెను. బాపట్ల వ్యవసాయకళాశాలకు విద్యుద్దీపములు అమర్చినప్పుడు విద్యుచ్ఛక్తి సరఫరాకు ఏర్పాటుచేసి రెండుబోర్డుల ఆవరణలోను విద్యుద్దీపాలు ఏర్పాటు చేయవలెను. ఆస్తిపన్ను రేటు నూటికి 8 తక్కువగానున్నది, పదికి పెంచి మంచినీరు వగైరా సౌకర్యాలు కలిగిస్తే పన్ను పెంపకం సమంజసమే అవుతుంది.

చీరాల బోర్డువారున్నూ ప్రజలకుచేయవలసినది చేయలేదు. ఇంకా చేయవలసినవి ఎన్నో ఉన్నవి - అని సదరు నివేదికలో ప్రస్తావించారు.

సుభాష్‌బోసు యిల్లు ఏలం

కలకత్తా, ఆగస్టు 9: కలకత్తా ఎల్గిన్ రోడులో నుండే సుభాషుచంద్రబోసు యిల్లును బెంగాలుప్రభుత్వం ఏలంచ్యారా అమ్మనట్లు ప్రకటించియున్నది. ఈఇల్లు మీద బోసుయొక్క యింకా ముగ్గురు సోదరులకుకూడా హక్కుకలదు. ఈ ఆస్తి అమ్మకానికి ఆ ముగ్గురి భాగస్వాముల అనుమతి పొందినట్లు ప్రకటన తెలుపుచున్నది.

సుమారు 1941 సం॥లో దేశరక్షణ నిబంధనలక్రింద సుభాషుబోసుపై కేసుజరుగుచూ ఉండగా ఆయన మాయమైపోయినందున బెంగాలుప్రభుత్వం ఆయనఆస్తిని జప్తుచేసి 6 నెలలలోగా బోసు తిరిగిరాకపోతే ఆ ఆస్తి అమ్మివేయబడునని ప్రకటించి యుండెను. అ. ప్రే.

మాతృభాషా సేవ

(డాక్టర్ భో॥ పట్టాభి సీతారామయ్యగారు)

మనదేశంయొక్క అధికారము మన చేతులోకి తిరిగి త్వరలో వచ్చునని అన్నివైపులా సంతోషించుచున్నారు. కాని, యీ అధికారము ప్రజలయొక్క శ్రేయస్సుకొరకు వినియోగించుట ఎట్లు అను విషయమునుగూర్చి ఆలోచన తక్కువగా నున్నది. రాబోయే నూతన శకములో ప్రజారాజ్యమును ప్రజలయొక్క సంపర్కములతో కాక, ప్రజల యొక్క అభినివేశములవల్ల జరుగవలసియున్నది. ముఖ్యముగా మాతృభాషను వృద్ధిపర్చవలసియున్నది. మాతృభాషలోనే విద్యావ్యాప్తము జరుగవలెను. మాతృభాషలో న్యాయవిచారణ జరుగవలెను. ప్రజలయొక్క సాధక బాధకములు మాతృభాషలో తెలుపుకొనుటకు అవకాశ ముండవలెను. ఇందుకు ముఖ్య విషయము ఆంధ్రరాష్ట్రం రావలెను అనుట నిజము.

ఈ లోపుగా విశ్వవిద్యాలయములలో మాతృభాష ద్వారానే పాఠములు చెప్పు ఏర్పాటు చేయవలెను. ప్రజాపరిపాలనా శాఖలన్నియున్నూ, కోర్టులున్నూ, కళాశాలలున్నూ, ఉత్తర ప్రత్యుత్తరములున్నూ, అన్నియూ మాతృభాషలోనే జరుగవలసియున్నది. ఇంక శాసనసభల గురించి ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరమే లేదు. విద్యావ్యాప్తము కేవలము పాఠశాలలందును, విశ్వవిద్యాలయము నందును మాత్రమే గాక, గ్రామములందును, పట్టణములందును ప్రబోధము జరుగవలెను. మాతృభాషలో గ్రామబడే పుస్తకములను ప్రచురించుటకుగాను కొంతే మూలధనముతో ఒక ప్రచురణశాఖను స్థాపించవలసియున్నది. 20 సం॥ల బట్టి ఆంధ్రవిశ్వవిద్యాలయము పనిచేయుచున్ననూ ఆంధ్రభాషయందు బి. ఏ., వరకు పాఠములు చెప్పుటకు యోగ్యమైన తెలుగు గ్రంథములను వారు వ్రాయించియుండలేదు. బి. ఏ., యం. ఏ., ల వరకు పాఠములు మాతృభాషయందు నేర్పిపెట్టవలెననుని యమము విశ్వవిద్యాలయమువారు చేయవలసిన నియమము. ఇందును గురించి వారిని ప్రశ్నింపగా, పుస్తకములు లేవని వారు చెప్పుదురు. పుస్తకములను పాఠములు చెప్పెదమని విశ్వవిద్యాలయము వారనుట ఆశ్చర్యముగానున్నది. విశ్వవిద్యాలయమువారు విద్యాదానము చేయునప్పుడు, ఆవిద్యకు కావలసిన సాధన సంపత్తిని సమకూర్చుకొనుటకు గూడా వారి బాధ్యత లలోయిమిడి యున్నది. అట్లుచేయక, మీరు పుస్తకములు వ్రాయించండి. మేము పాఠములు చెప్పెదమని రూ 1500, రు 1000 జీతము పుచ్చుకొనుచున్నవారనుట కదుశోచనీయము.

కాబట్టి, పుస్తుక ప్రచురణ వ్యాప్తము బాగుగా చేయవలసియున్నది. ఇందుకు మూడు ఆదర్శములు 1. ముద్రాలయము 2. ప్రచురణాలయము, 3. టపాసౌకర్యము, ఈ మూడు వున్నమీదటనే ప్రజాప్రబోధము తీవ్రముగ జరుగును. అందుకుగాను ఇప్పుడు దేశములో 5 లక్షల రూపాయిలు పెట్టి ఒక పెద్ద ప్రచురణ సంస్థను స్థాపించి తీవ్రముగా దేశమునకు, కళాశాలలకు పాఠశాలలకు అవసరమైన పుస్తకములు వ్రాయించి అచ్చువేయించి, అప్పుడు అధికారుల యొద్దకుపోయి... యీ పుస్తకములు సిద్ధముగా నున్నవి. ఏల మీరు పఠనగ్రంథములుగా వీటిని పరిగణించరు అని ప్రశ్నింపుటకు అవకాశములనుకల్పించుకొనవలెను.

ఇదిగాక, గ్రామములో కొద్దిపాటి చదువుకున్న వారుసైతము విద్యయందు మంచి ఆదరణ చూపుటకు సిద్ధముగా నున్నారు. వారు చదువుకొనుటకు సులభ శైలిలో శాస్త్రగ్రంథములు మతపదాంతార్థిక గ్రంథములు మొదలైనవి వ్రాయించి ప్రచురించి వారికి అందజేయవలసియున్నది. ఇది మనస్సును బిగకనింపదేయుటకు అవసరమైనటువంటి విద్యావ్యాప్తమును పెంపొందించుటకును యత్నము ఇందుకుగాను తగిన పుస్తకములు ప్రత్యేకముగా వ్రాయించి గ్రామములందు ప్రచారము చేయవలసియున్నది. ఆంగ్లదేశమునందు యుద్ధారంభమునుండి ఇంతవరకు వ్రాయబడిన పుస్తకములు ఎన్నియున్నవో మన మూహింపజాలము. సుమారు వెయ్యి, రెండువేల పుస్తకములు యుద్ధమునుగురించి ప్రచురింపబడినవి. యుద్ధమును పురస్కరించుకొని వివిధ సమస్యలగురించి వ్రాయబడిన పుస్తకములు ఎన్ని ప్రచురింపబడినవో మనకు తెలియదు. మనము ఇంద్లండు గురించి మాట్లాడుచున్నాము. రష్యా, ఫ్రాన్సు మొదలైన దేశములలో ఎన్ని గ్రంథములు ప్రచురింపబడినవో మనకు తెలియదు. ఇంగ్లీషువారు మన దేశములో వ్యాపింపజేసిన బట్టలవల్లనూ, యంత్రములవల్లనూ, ఇతర వస్తువుల వ్యాపారము మన దేశమునుండి తీసుకొనిపోయి మనకు ఆశ్చర్యమగుచున్నది. అటువంటి సందర్భములో యీ పుస్తకముల విషయములో ఎంతో మించియున్నదని స్పష్టపరిశోధించాడు. మన దేశములో ఏవిధ్ని విషయమును గురించైనా ఒక పుస్తకము ప్రచురింపబడినట్లు మనకు కనుపించదు. కాబట్టి అందరికి అవసరమగు పుస్తకములను నూతనముగా తయారు చేయవలసియున్నది.

ఇదిగాక, వర్తకుల వ్యాపారము విషయములలోను, గృహపరిశ్రమలగురించిన్నీ, యంత్ర పరిశ్రమల గురించిన్నీ, అనేక పుస్తకములు అచ్చువేయవలసియున్నది. రానురాను యీ వృత్తి యందు ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసియున్నది. యంత్ర సామగ్రి పున్నగాని, యీపనులు నెరవేరవు. కాబట్టి యీ కార్యములన్నింటి నెరవేర్చుటకు ఒక పెద్దతాళ్లు స్థాపించి, జాయింట్ స్టాక్ పద్ధతిని ప్రచారము చేసి, దేశమునకు మనము సేవ చయవలసి యున్నది. ఇది కూడా నిర్మాణ కార్యక్రమములో ఒక భాగమే.

స్వాతంత్ర్యవారం

1 వ పేజీ తరువాయి

డం అవసరమని ఆచార్య కృపలానీ బొంబాయిలోనే మరొకచోట ఉపన్యసిస్తూ ఉద్బోధించాడు.

కింటటిసారి ఉద్యమంవల్ల మనంనేర్చుకొన్న గుణపాఠం ఏవన్నా ఉంటే అది కట్టుబాటూ, క్రమశిక్షణ లేకపోవడమేననీ, అందువల్లనే ప్రజలు తమంతటతాను సాగించిన ఉద్యమం విఫలమయిందనీ ఆయన అన్నాడు. ఈసారి ఉద్యమం ఒక క్రమాన, పకడ్బందీగా జరగాలనీ, మహాత్ముని నిర్మాణ కార్యక్రమం దాని కంతటికీ మూలాధారంగా ఉంటుందనీ కూడా ఆయనన్నాడు.

భారత స్వాతంత్ర్యంకోసం, బ్రిటన్‌లోని ప్రభుత్వంమీద ఆశలు పెట్టుకోవడం నిరుపయోగమనీ, బ్రిటన్‌లో లేబర్ ప్రభుత్వమున్నా, లిబరల్ ప్రభుత్వమున్నా, టోరీప్రభుత్వమున్నా మనసంగతి మనం గతేననీ, 'లేబర్ పార్టీకూడా ఇంగ్లాండ్ ప్రజలకు సాంఘిక భద్రతనూ, జీవన సౌఖ్యాన్నీ పెంపొందిస్తామని వాగ్దానంచేసిందనీ, ఈ సందర్భంలో విదేశవ్యాపారాల విషయంలో అమెరికా రష్యాలతో బ్రిటన్‌కు పోటీ వస్తుందనీ, కనుక లేబర్ కూడా తమదేశప్రజల సాంఘికభద్రతకూ, జీవన సౌఖ్యానికి వలసలు అవసరమనే అంటుందనీ ఆయన అన్నాడు.

కాంగ్రెస్ నాయకులు ఇంకా బందిఖానాలలో ఉన్నవారి విషయం విస్మరించలేదనీ, వారు త్వరలోనే విడుదల ఔతారని తాను భావిస్తున్నాడనీ, దేశంకోసం ప్రాణాలను బలియిచ్చిన వీరులకు తన జోహారులనీ ఆయన అన్నాడు.

ఢిల్లీలో

ఢిల్లీలో స్వాతంత్ర్య వారోత్సవాలు జరిగాయి. నగరం వివిధభాగాలలో ప్రభాత ఫేరీలూ, పతాక వందనాలూ జరిగాయి. ఢిల్లీ విద్యార్థి కాంగ్రెస్ అధ్వర్యాన 'వీరుల స్మృతి' ఉత్సవం జరిగింది. 1942-లో స్వాతంత్ర్య సమరంలో అసువుల బాసిన విద్యార్థుల స్మృతి చిహ్నం నెలకొల్పారు.

కలకత్తాలో

కలకత్తాలో నిన్న జరిగిన 'ఆగస్టు 9' 'స్వాతంత్ర్యవారం' ఉత్సవాలలో, జాతీయపతాక వందనం, నూలువడుకు ప్రదర్శనం, స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలు బలియిచ్చినవారి స్మృత్యర్థం రెండు నిమిషాల సేపు నిశ్శబ్దంగా ఉండడం ప్రధాన అంశాలు.

హజారీబాగ్ హాలులో కిరణ్ శంకర రాయ్‌గారు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

1942 ఆగస్టు 8 వ తేదీ కాంగ్రెస్ చేసిన తీర్మానానంతరం జరిగిన ఉద్యమం కాంగ్రెస్ ప్రారంభించినదో నా కాదా అన్న విషయమై వివాద ఉన్నప్పటికీ అది జాతీయోద్యమమన్నది మాత్రం నిర్వివాదమనీ, ప్రజలు తమంతట తాము దానిని ప్రారంభించారనీ, ఈ ఉద్యమ చరిత్ర పూర్తిగా తయారైనప్పుడు ఆసందర్భంలో అసువులు బాసినవారిలో అనేకులు అహింసా ప్రతావలంబన లేనన్నది వెల్లడౌతుందనీ కిరణశంకరరాయ్ ఉపన్యసించాడు.

ఇప్పుడు కాంగ్రెస్ వారందరూ మహాత్ముని నాయకత్వంలోనూ, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులలోనూ గాఢ విశ్వాసం వుంచాలని ఆయన హెచ్చరించాడు.

శ్రీమతి లావణ్య ప్రభదత్త కలకత్తా కార్పొరేషనువారి కమ్యూనియల్ మ్యూజియంలో ఇవ్వాళ దేశపరిశ్రమల ప్రదర్శనాన్ని ప్రారంభించింది.

అహమ్మదాబాద్‌లో

స్వాతంత్ర్యవారోత్సవాలు ఇవ్వాళ ఇక్కడ పతాకవందనంతో ప్రారంభమైనాయి. సాయంత్రం జరిగినసభలో స్వాతంత్ర్య సమరంలో చనిపోయినవారి ఆత్మశాంతి నిమిత్తం ప్రార్థనలు చేశారు.

సూరత్‌లో

ప్రభాత ఫేరీలూ, పతాకవందనం జరిగాయి. సాయంత్రం జరిగిన సభలో కాంగ్రెసు ప్రముఖులు ఈశ్వర్లాల్ సులాబ్ అతిశయోక్తికాదు. మన దేశములో ఏవిధ్ని విషయమును గురించైనా ఒక పుస్తకము ప్రచురింపబడినట్లు మనకు కనుపించదు. కాబట్టి అందరికి అవసరమగు పుస్తకములను నూతనముగా తయారు చేయవలసియున్నది.

ఇదిగాక, వర్తకుల వ్యాపారము విషయములలోను, గృహపరిశ్రమలగురించిన్నీ, యంత్ర పరిశ్రమల గురించిన్నీ, అనేక పుస్తకములు అచ్చువేయవలసియున్నది. రానురాను యీ వృత్తి యందు ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసియున్నది. యంత్ర సామగ్రి పున్నగాని, యీపనులు నెరవేరవు. కాబట్టి యీ కార్యములన్నింటి నెరవేర్చుటకు ఒక పెద్దతాళ్లు స్థాపించి, జాయింట్ స్టాక్ పద్ధతిని ప్రచారము చేసి, దేశమునకు మనము సేవ చయవలసి యున్నది. ఇది కూడా నిర్మాణ కార్యక్రమములో ఒక భాగమే.



మద్రాసు గోఖలేహాలులో వీరసంస్మరణ దినోత్సవము : ఎడమనుంచి కుడికి వరుసగ నిలబడినవారు (1) కామరాజనాడార్ (2) డా॥ సుబ్బరాయన్ (3) అన్నామలై పిళ్లై (4) బచ్చు జగన్నాథదాసుగారలు.

భాయ్ దేశాయ్ ఆగస్టు తీర్మానాన్ని వివరించి చెప్పారు. సూత్రయజ్ఞంకూడా కార్యక్రమంలో ఉంది. విద్యార్థులు వేరే సభ జరిపారు. కొన్నిచుకౌణాలూ, గుడ్డలమిల్లులూ మూసివేశారు.

మద్రాసుపౌరులజోహారులు

చెన్నపురి, ఆగస్టు 10. "భారతేతిహాసంలో ఆగస్టు 9వ తేదీ అపూర్వమైనదినం. మూడేళ్లక్రితం మాకు పారతంత్ర్యంతో నిమిత్తం లేదు. స్వరాజ్యమే కావాలి అని అ. భా. కాంగ్రెసు మహాసభవారు ఈ తేదీన తీర్మానంచేసిన వెంటనే మన నాయకులందర్నీ జెయిళ్లల్లో పెట్టేశారు. ఇప్పటికి ఇంకా ఎందరో కాంగ్రెసు సేవకులు జెయిళ్లలో మ్రగ్గుతున్నారు. వారందరూ అచిరకాలంలోనే మనతో చేరగలరని ఈ సమయంలో ఆశిద్దాం. స్వరాజ్య సంగ్రామంలో అసువులర్పించిన వీరులసంస్మరించి వారి ఆత్మకు శాంతి చేకూరుగాక అని ప్రార్థిద్దాము" అని తమిళరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కామరాజ నాడార్ గారు నిన్న సాయంత్రం స్వరాజ్యవార సందర్భమున గోఖలేహాలులో మద్రాసు మహాజనసభ, ఆంధ్ర, అరవకాంగ్రెసు సంఘముల అధ్వర్యమున ఏర్పాటుచేయబడిన వీరసంస్మరణ దినోత్సవానికి అధ్యక్షతవహిస్తూ చెప్పారు. సభవారు రెండు నిముషాలపాటు నిలబడి మౌనంగా స్వరాజ్యవీరుల సంస్మరించి జోహారు లర్పించారు.

శ్రీమతి తులసమ్మగారి జాతీయగీతంతో సభ ముగిసింది.

నిన్న ఉదయం పెరంబూరులో మదరాసు మేయరు చర్చాసంఘ ప్రారంభోత్సవం చేశారు.

ఏలూరులో

ఏలూరు, ఆగస్టు 9 : జాతీయవారోత్సవములు ఇక్కడ నిన్న సాయంత్రము మొదలైనవి. దేశభర్మానికి ప్రాణాలు బలియిచ్చి కాలగర్భంలో కలిసిపోయిన భారతజాతి వీరులనుస్మరించే నిమిత్తము మాగంటి బాపినీడుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో గరికపాటి జోకయ్యశర్మగారు అగస్టు తీర్మానం చదివి వినిపించారు. బాపినీడు నిర్మాణ కార్యం 14 అంశాలు వివరించి స్వర్గస్థులైన వీరులను శ్లాఘించారు. సభ ప్రశాంతంగా జరిగింది.

బెజవాడలో

జాతీయవారం సందర్భంలో నిన్నను బెజవాడలో గుర్రాణాలన్ని మూసివేశారు. ఈరేగింపులూ, బహిరంగసభలూ, జాతీయ పతాక వందనాలూ జరగాలన్న నిషేధం ఉండడం వల్ల ఎవరూ ఆ ప్రయత్నం చేయలేదు.

క్వాంగ్‌టన్ సేన

(1-వ పేజీ తరువాయి)

జపానువారి వశమందున్న మంచూరియాకు సమీపంలోనే రష్యాలోచేరిన తూర్పుప్రాంత పరగణాలుకలవు. జపానువారి మంచూరియా సరిహద్దులకు 50 మైళ్ల దూరంలోనే రష్యాలోని రైలుమార్గములన్నియు కలవు. క్వాంటంగ సైన్యానికి ముందంజ వేయుటకు ఏమాత్రం అవకాశమిచ్చినప్పటికీ సరిహద్దు సమీపంలోఉన్న యీ రష్యను రైలుమార్గములను వారు భేదించగలరు.

క్వాంటంగ సేనలు ముందంజ వేయకుండా లోతట్టుగానే అవగా సరిహద్దుకు కొన్నివందల మైళ్లు వెనుకవైపున తమ రక్షణస్థానములను నిర్మించుకొనియున్నవి.

క్వాంటంగ సేనలమీదకే ప్రస్తుతం రష్యాలు దండెత్త దలంచియున్నారు.

అయితే ఒక్క విషయమును గమనింపవలసియున్నది. జపానువారి క్వాంటంగ సైన్యం ఆక్రమించినటువంటి ప్రాంతంలో నివసించు మిత్రమండలి యెడల స్నేహభావం కలవారైయున్నారు కాబట్టి అనటువున్న సైనికులకు పట్టణముల మీదగాని కొరియా ప్రజల పట్టణముల మీదగాని అమెరికను విమానాలు సర్వస్వాధీనపరచి ఆటంబాంబులను ప్రయోగించుటకు వీలుకాదు. అందువల్ల అట్టి అవకాశము వారికి చిక్కకుండా ఎంతో శ్రమపడి మనమే ముమ్మందుగా యీ బాంబులను తయారు చేయించాము. దానిని తయారు చేయవలెననే పోటాపోటీలో మనమే గెల్చినాము.

మనకు ముందుగా తగు యుద్ధప్రకటన అందజేయకుండానే దొంగచాటుగా ఏ జపానువారువచ్చి పెరల్ హార్బరును ధ్వంసం చేసికో, ఏ జపానువారు తమకు యుద్ధఖైదీలుగా చేజికిన అమెరికను సోల్జరులను క్రూరంగా హింసించికో, ఏ జపానువారు అంతర్జాతీయ యుద్ధ ధర్మములను ఉల్లంఘించి వ్యవహరించికో అట్టి జపానువారిమీద ఈ ఆటంబాంబును మనము ప్రయోగించాము.

మదరాసులో జాతీయవారం

ఆంధ్ర సర్కిలుకాంగ్రెసు సంఘం యాజమాన్యమున జాతీయవారం సందర్భమున రేపు 11 వ తేదీ సాయం 6 గం॥ చూళై మిల్లుప్రక్కన కేశవపిళ్ల పార్కులో హరిజనోద్ధరణ దినోత్సవంజరుగును. డి॥బి॥ వి. భాష్యమయ్య అధ్యక్షత వహిస్తారు.

వైరాష్ట్రాంధ్రులు

చెన్నపురి ఆంధ్రమహాసభ గోష్ఠి ఇవ్వాళ శనివారం 11 తేదీ సాయంకాలం 6 గం. శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు వైరాష్ట్రాంధ్రులు గూర్చి ఉపన్యసించుదురు.

ఆంధ్ర విజ్ఞాన సమితి

"ఆంధ్రవిజ్ఞాన సమితి యాజమాన్యమున 11-8-45 (శనివారం) సాయంత్రం 6 గంటలకు, సమితిభవనమున శ్రీ సి. రామచంద్ర అగస్త్యగారు ఎం. ఎ. "భారతీయ కళలపై విదేశీయుల ప్రభావం" గురించి ఉపన్యసించుదురు.

ఆంధ్ర విజ్ఞాన సమితి

"ఆంధ్రవిజ్ఞాన సమితి యాజమాన్యమున 11-8-45 (శనివారం) సాయంత్రం 6 గంటలకు, సమితిభవనమున శ్రీ సి. రామచంద్ర అగస్త్యగారు ఎం. ఎ. "భారతీయ కళలపై విదేశీయుల ప్రభావం" గురించి ఉపన్యసించుదురు.

పాట్స్‌డామ్ నిర్ణయాలు

ట్రూమను ఉపన్యాసము

వాషింగటను, ఆగస్టు 10 : పాట్స్‌డామ్‌లో జరిగిన నాయకత్రయ సమావేశమునుగూర్చి నే డుదయం అమెరికా ప్రెసిడెంటను ట్రూమనుగారు రేడియోలో ప్రసంగించుచు యిలా అన్నారు:—

జపానుయొక్క యుద్ధ సామర్థ్యమును పూర్తిగా నాశనం చేసేవరకు ఆటంబాంబులు ప్రయోగింపబడును. ఈఅత్తబాంబు చాలా భీకరమైనది. దాని రహస్యమును బయటపెట్టుటకు వీలులేదు. ఆ రహస్యము బయటపడకుండా ఉంచుటకు మేము అత్యధికమైన బాధ్యత వహింపవలసియున్నాము. అది బట్టబయట పడినయెడల అక్రమ అధర్మ ప్రపంచములో ఎంతటి ఘోరజనవినాశమైనను జరుగగలదు. ప్రపంచానికి ఇక మహాసంగ్రామ భయములేదనే అభయహస్త మేర్పడేవరకు ఆటంబాంబుయొక్క రహస్యతంత్రం వెల్లడిచేయబడదు.

ఏ షరతుల ప్రకారము జపానువారు శరణు వేడవలెనో జపానువారికి మేము అంత్యసందేశంలో తెలియజేశాము కాని జపానువారు మాసందేశమును నిరాకరించారు. తదుదిగా ఆటంబాంబుయొక్క ప్రచారమును వారు రుచిచూచారు. ఇంకా దాని మూలంగా ఎంతపని జరుగునో వారే గ్రహించగలర

శరీరమును గూర్చి ఆండ్రూస్ ఒక స్థానమును సక్రమంగా తీసుకోవడంకంటె యెక్కువ చోయనికూర్చేది పోకటిలేదు. అంతకంటె యెక్కువ ఆరోగ్యకరమైనదికూడా లేదు. ఏలనగా, ఆండ్రూస్ మీ శరీరాంతర్భాగమును పూర్తిగా శుద్ధంచేసి, మనస్సును శరీరమునుకూడా చురుకుగను, శక్తివంతంగాను చేయును. ఆండ్రూస్ మంచి ఆరోగ్యవంతులకు కూడ అవసరమయ్యే బలేదనకారి. బలవర్ధక టానికము. అన్ని వయస్సులవారికిని అది అనుకూలమైనదే. చిన్నపొరాటు తీసుకుంటే చాలుసుగుణం అది ఒక అభ్యాసమయి పోతుందనుకో నక్కరలేదు.

పిత్తము, ఆండ్రూస్ కడుపులో చేరుకొని అస్తమును సరిగా చేయును.

తరువాత, ఆండ్రూస్ లీవర్‌కు బలం కలిగించి పిత్త మూత్రాశయాన్ని శుద్ధిగా దిద్దును.

చట్టుపిదర, మీఅంతఃపారిశుద్ధతను పూర్తిచేయుటకై మీ ప్రేగులను నిర్మలంగా శుద్ధపరచును. కష్టకారకములైన పదార్థముల నది తుడిచిపెట్టును. మలబద్ధంలేకుండా చేయును. రక్తం శుద్ధిని కలిగించును. చర్మమును శుభ్రపరచును.

అంతః పారిశుద్ధతకోసం మీరు సక్రమంగా తీసుకోవలసినది

ANDREWS LIVER SALT

ఆండ్రూస్ లివర్ సాల్టు

ఆరోగ్యకరపానీయం-బలవర్ధకవిరేచనకారి

Health Drink — Tonic Laxative

114



మీ తోటకు మీ కర్తవ్యము

మీ తోటలోనుండి మీరు ఆసించే ప్రతిఫలమంతా వాటి విత్తనాలు, గడ్డలు, మొక్కలు తదితర తోట పరికరాలమీద ఆధారపడి వుంటుంది. ఇండియా, బర్మా, సిలోన్ దేశాలలో తోట యజమానులు గత 60 యేండ్లనుండి పోచాస్ విత్తనాలను వాడి చాల సంతృప్తిచెందియున్నారు. వారిని మీరు గూడ అనుసరించుడు.

పోచాస్ విత్తనాలు తృప్తి నిచ్చునవి

PESTONJEE P. POCHA & SONS
ESTD. 1884. 6, NAPIER ROAD, POONA.

విజయ సిందూరము
రిజిస్టరు
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ ఆఫీసు:- ఏలూరు.

తామర, గజ్జి, యెగ్జిమా

అన్నిరకముల చర్మవ్యాధులకు పోగొట్టుటకు వాడుడు

జెరమ్సు కుట్టీర్

నుష్టులకు మరకకాదు. కెమిస్టు లందరివద్దను స్టోరులలోను దొరుకును.

స్టాకిస్టులు: Purandas Ranchhoddas & Sons
General Bazar, Secunderabad (Dn)

అమ్మకము

అయిల్ యెక్సుపెల్లర్సు "క్రప్"

స్టాండర్డు టైప్ మంచి పనితనము గలవి తగ్గింపుధరలలో అమ్మబడును. ఎం.ఎ.ఎస్. అండ్ కంపెనీవారిచే తయారుచేయబడినది.

సోల్ ఏజంట్లు:

M/s. Bhagwandas Rajkumar & Co.,
Lakshmi Nivas., Ramgali No. 4,
Brandreth Road, Lahore.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ధనియాల సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేకు 1945 సెప్టెంబరు మొదలు నవంబరువరకు మూడు మాసములు దనియాలు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కావలసిన మొత్తము దనియాలు 200 టన్నులు. సదరు మొత్తము పైన తెలిపిన మూడుమాసములలో మాసము 1-కి 66-2/3 టన్నుల వంతున సమానముగా సప్లయి చేయవలెను.

సప్లయిచేయు దనియాలు దిగువ తెలిపిన విధముగా నుండవలెను.

(a) అవి యీ సంవత్సరము పంటవి కావలెను. మంచి వాసన కలిగివుండవలెను. వాటిలో పుల్లలు, కలీతీలు రాళ్లు వగైరాలు వుండగూడదు. దనియాలుకంటె యితర చరుకు తూకములో 1½% కంటె యెక్కువ వుండగూడదు.

(b) అవి బాగా ఎండబెట్టియుండవలెను. వాటిని తరువాత మట్టనుధ్యాహ్నపు టెండలో 4 గంటలు యెండబెట్టి నవుకు తూతము తగ్గగూడదు.

(c) మెత్తగాను, ముక్కగాను, బూజు పట్టినవిగాను వుండగూడదు.

(d) పుచ్చిపోయినవి గాని, చెడిపోయినవి గాని వుండగూడదు. అట్టి నాణ్యధాన్యము తూకములో ½% కంటె యెక్కువ వుండగూడదు.

(e) గింజ ఉండదగినంత నిండుగా వుండవలెను. క్రొత్తదనము కలిగిన రంగులో వుండవలెను. పగిలిన గింజలు తూకములో 2% కంటె ఎక్కువ వుండగూడదు.

(f) ఒక మద్రాసు పడికి తూకము 1 పౌను 6 ఔన్సు లుండవలెను.

రాయపురం, రైల్వే స్టాకు డిపోకు ఉచితముగా డెలివరీ చేయునట్లు ఒక్కొక నికరము యింపీరియల్ మణుగుకు అనగా అమ్మకము పన్ను, గోనెల ఖరీదు చేర్చి, మూడు నెలలకున్ను, ఒకే రేటు తెలియపరచవలెను.

గుంటూరు జిల్లా, మద్రాసు సిటీలలోని వర్తకులనుంచి వచ్చు ఆఫరులు మాత్రమే విచారింపబడును.

సప్లయి చేయబడు దనియాల మచ్చు 1 పౌనునకు తక్కువ కాకుండ, టెండరు ముగింపుతేదీకి ముందుగా దిగువ సంతకము చేసిన వారికి చేరునట్లు పంపుకొనవలెను. 1945 ఆగస్టు 17-వ తేదీ మ॥ 3 గంటలకు టెండర్లు ముగింపబడును.

మద్రాసు పార్కు టౌన్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషన్ మాస్టర్, అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/- లు చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి పాపసు చేయబడును.

గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకు గాను రు 1000/- లు సెక్యూరిటీ డిపాజిటు కట్టవలెను. దీనికి వడ్డీలేదు.

దీనికి వేరే ప్రత్యేకముగా టెండరు ఫారము నిర్ణయింపబడలేదు. టెండరుదారు తన టెండరును మామూలు జాబులో పంపవచ్చును.

కెక్కులుగాని డిమాండు డ్రాఫ్టులుగాని అంగీకరింపబడవు.

తక్కువ టెండరునుగాని మరి యే టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత కంపెనీ వారికి లేదు. అవసరమైనయెడల కంట్రాక్టులో కొంతభాగము యిచ్చుటకు కంపెనీవారికి అధికారము కలదు.

Park Town, Madras. 7-8-45. | **Dy. General Manager, (W. P.)**

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, పెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు. వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా.

జపాన్-రష్యా సంబంధాలు

1905 నుంచి ఏనాడూ సవ్యంగా లేవు

1901-1905 సం॥లలో జరిగిన రష్యా-జపానీస్ యుద్ధము పోర్ట్సుమత్ సంధితో పరిసమాప్తమయ్యెను. ఈ సంధిపై 1905 సం॥ సెప్టెంబరు 5 తేదీన సంతకములు జరిగెను. అప్పటినుండి ఉభయుల సఖ్యభావమునకు భంగముకలిగించు పరివర్తనలెన్నో జరిగెను. ఉభయులూ లాంఛనపూర్వకమైన అనేక ఒడంబడికలు చేసికొనుచు వచ్చిరి.

అమెరికా సం॥రా॥ములలో ఈశాన్య రాష్ట్రమగు న్యూహాంప్షైరునందలి పోర్ట్సుమత్‌లో సంతకములు జరుగుటచే ఈసంధి కొనేరు వచ్చెను. ఈ సంధి షరతుల నుసరించి కొరియాలో జపానువారి రాజకీయ సైనిక, ఆర్థిక ప్రాబల్యమును రష్యా అంగీకరించెను. తరువాత 1919 సం॥లో జపాను కొరియాను కలుపుకొనెను. ఈసంధిద్వారా రష్యాకు కలుగుకివ్వబడియుండిన పోర్టుఆర్థర్ రేవు, దాని చుట్టువున్న లియాటంగు ద్వీపకల్పము జపానుకు యివ్వబడెను. ద. మంచూరియా రైలురోడ్డు, శాఖలిన్ ద్వీప దక్షిణభాగము గూడ జపానుకు యిచ్చివేయబడెను. మంచూరియాను ఖాళీచేయుటకు, చైనావారు మంచూరియాను అభివృద్ధిచేయుటకు యెట్టి ఆటంకములు కలిగింపకుండుటకు ఉభయులు ఒడంబడిరి. రష్యారాజ్యముల సరిహద్దుననున్న పెసిఫిక్ సముద్రములో జపాను పౌరులు చేపలుపట్టు హక్కు విషయమై ఒడంబడికకు వచ్చుటకుగూడ ఉభయులు అంగీకరించిరి.

పీపింగ్ కన్వెన్షన్

తరువాతి దశాబ్దములో మంచూరియాలో స్థితిగతులు యథాపూర్వముగా వుండునట్లు చూచుటకు రష్యావారును, జపానువారు అనేక ఒడంబడికలు చేసికొనిరి. ఈ ఒడంబడికలు ఔటర్ మంగోలియాయందు రష్యావారికి గల ప్రత్యేక హక్కుల నంగీకరించెను. 1915 సం॥పు చైనా-రష్యా-మంగోలియన సంధి ననుసరించి చైనా సర్వాధిపత్యము క్రింద ఔటర్ మంగోలియా స్వతంత్ర రాజ్యముగా చేయబడెను. 1914-1918 సం॥పు ఐరోపాయుద్ధము పరిసమాప్తమైనప్పుడు రష్యాలో సోవియటు ప్రభుత్వము స్థాపింపబడగా, యితర మిత్రరాజ్యములతోబాటు జపానుగూడ రష్యాలోనుండి తమ ప్రతినిధులను పిలిపించుకొనిరి. 'జోక్యము కలిగించుకొను సైనికులను' రష్యాలోనికి పంపిన రాజ్యములలో జపానుగూడ ఒక్కటై జపాను సైనికులు సైబీరియాలో కొన్ని భాగములను పశ్చిమమున బైకల్ సరస్సువరకు ఆక్రమించుకొనిరి. ఇతర మిత్రదేశములవారు 1920 సంవత్సరం నాటికి తమ సైనికులను ఉపసంహరించుకొని యుండగా జపానువారు 1922 సం॥ అక్టోబరు వరకు సైబీరియాలో నుండిరి. అప్పుడు వారు, కొంతవరకు అమెరికావారి ఒత్తిడి మూలకంగా సైబీరియానుండి ఉపసంహరించుకొనిరి. ఈ 'ఇంటరవెన్షను' కాలములో శాఖలిన్ ద్వీప ఉత్తరభాగమునుగూడ జపాను సైనికులు ఆక్రమించుకొని యుండిరి. ఈ సైనికులు 1925 సం॥ ఏప్రిల్ వరకు అచ్చటవుండి 1925 సం॥ము జనవరి 20 తేదీన జరిగిన సోవియట్-జపానీస్ సంధి (పీపింగు కన్వెన్షను) ననుసరించి వెడలిపోయిరి.

ఎనిమిది సంవత్సరాల ఒడంబడిక

1925 సం॥పు సంధిపత్రములో జపాను రష్యా పరిపాలనమును న్యాయతః అంగీకరించెను. రెండు ముసాయిదాలలో ఒకదానియందు శాఖలీను నుండి ఉపసంహరణము అంగీకరింపబడెను. రెండవదాని ద్వారా రష్యావారు జపాను కంపెనీలకు శాఖలీను ఉత్తరభాగమున నూనె, బొగ్గు సౌకర్యముల నొసంగిరి. ఏ కంపెనీలకు సౌకర్యముల నొసంగవలెనో భోకిమోలో నిర్ధారణ చేయవలెనని నిర్దేశింపబడెను. మొదట జపానుకోరిన కోర్కెలు యింతకంటె చాల యెక్కువగావుండెను. కాని రష్యావారు వానిని నిరాకరించి పోర్ట్సుమత్ సంధిజరిగిన తర్వాత రష్యావారును, జపానువారును చేపలు పట్టుకొను విషయమై చాల ఒడంబడికలు చేసికొనిరి. 1929 సం॥లోనూ ఎనిమిది సంవత్సరముల ఒడంబడికపై సంతకములు జరిగెను.

జపానువారి మంచూరియా ఆక్రమణ

1923 సం॥ నుండి 1927 సం॥ము వరకు రష్యా చైనాలు సన్నిహిత సహకారభావమున మెలంగిరి. కాని 1927 సం॥ము నుండి 1932 సం॥ము వరకు కూమింటాంగుకును, చైనా కమ్యూనిస్టులకునువిభేదము లేర్పడుట వల్ల ఈ సహకారభావము అంత మయ్యెను. రష్యా సలహాదారులు చైనా నుండి వెడల గొట్టబడిరి. ఈ కాలములో చైనావారు మంచూరియాలో శత్రుత్వమును, దాడులను సంఘర్షణలను యెదుర్కొనవలసివచ్చెను. జపానువారు మంచూరియాలో అవలంబించిన పద్ధతివలనే యిట్లు జరిగెను. మంచూరియాను సంపూర్ణముగా చైనావారికి వదలిపెట్టెదమని పోర్ట్సుమత్ సంధిలో ఒడంబడిన జపానువారు మంచూరియాను కలుపుకొను పద్ధతి నవలంబించిరి. 1931 సం॥ మ్యుక్డెన్ పైకాడి ఉత్తరోత్తర మంచూరియాను ఆక్రమించుట సంభవించెను. 1927 సం॥ జులై 25 తేదీన జపాను ప్రధాని, విదేశవ్యవహారాల మంత్రి జపానువారు మంచూరియాలో అవలంబించిన పద్ధతిని, ప్రపంచమునంతటిని జయించుటకు జపానువారి పథకమును వివరించెను.

1935 ఒడంబడిక

జపానువారు ముక్డెనుపై విమానదాడి గావించిన రెండు మాసములకు, 1931 సం॥ డిసెంబరు 31 తేదీన, దురాక్రమణలను ప్రతిఘటించు ఒడంబడిక చేసికొను సూచన నొకదానిని రష్యా విదేశాంగ మంత్రి జపానుకు గావించెను. 1932 సం॥ జనవరిలో యిట్టి ఒడంబడిక చేసికొనుట వల్ల కలుగు లాభములను టోకియోలోని సోవియటు రాయబారి మరల ఉద్ఘాటించెను. ఇట్టి ఒడంబడికవల్ల రష్యా జపానుల స్పర్ధవిషయమై యేర్పడిన భయములు తొలగునని ఆయన చెప్పెను. ఐనను, జపానువారు మరియొక విధముగా తలచిరి. రెండు దేశములవారు 1928 సం॥లో కెల్లాగ్ పాక్టులో సంతకముచేసి యుండుటచే దురాక్రమణలను ప్రతిఘటించు ఒడంబడికలను యింకా చేసికొనుట అవసరమని వారనిరి. 1932 సం॥ ఫిబ్రవరిలో వారు మంచూరియాను ఆక్రమించి దానిని స్వతంత్ర రాజ్యముగాని ప్రకటించిరి. పరస్పర సైనిక సహాయమునకై జపానుతో చేసికొన్న ఒడంబడిక మూలమున అది 'మాంచుకో' అను నామము వహించెను. జపాను మంచూరియాను ఆక్రమించుట వల్ల చైనీస్ ఈస్టరన్ రైల్వే యింకను రష్యావారి స్వామ్యములో వున్నప్పటికి, వాస్తవముగా జపాను వశమయ్యెను. ఈ రైల్వేను అమ్మెదమని రష్యావారు 1933 సం॥లో చెప్పిరి. కొనువారు 'మాంచుకో' వారని జపాను సమాధానము చెప్పెను. తరువాత కొద్దికాలమునకే టోకియోలో రాయబారములు ప్రారంభమయ్యెను. వానికి అనేకసార్లు విఘ్నం కలిగెను. ఐనప్పటికి అవి 1934 సం॥ సెప్టెంబరులో పూర్తియయ్యెను. తుది ఒడంబడిక 1935 మార్చిమాసములో జరిగెను. ఆ ఒడంబడికననుసరించి ద్రవ్యమును చెల్లించుటలో మాంచుకోకుగల బాధ్యతను జపాను గారంటీచేసెను.

జపానువారు మంచూరియాను ఆక్రమించిన నాటినుండియు జపాను సైనికులకు సోవియటు సైనికులకు మంచూరియా-సైబీరియా సరిహద్దులో నిరంతరంగా సంఘర్షణలు జరుగుచువచ్చెను. జపాను వారు ఔటర్ మంగోలియాలోకి నొచ్చుకొని పోవుటగూడ తటస్థించెను. ఈ ఔటర్ మంగోలియాతో రష్యాకు 1920 సంవత్సరమునుండి సన్నిహిత సంబంధముండెను. 1936 సం॥ మార్చి 12 తేదీన రష్యావారు ఔటర్ మంగోలియావారును పరస్పర సహాయమునకు ఒడంబడికగూడ చేసికొనిరి. ఇట్టి ఔటర్ మంగోలియాలోనికి జపానువారు చొచ్చుకొనిపోయిరి. 1936 సం॥ ఏప్రెలు 27 న, సరిహద్దు తగాదాలను పరిష్కరించు కమిషనులు స్థాపించు సిద్ధాంతమును జపానువారును రష్యావారును అంగీకరించిరి. 1936 సం॥ను నవంబరు 25 వ తేదీన జపాను జర్మనీలు బాల్షివిజమును ప్రతిఘటించు ఒడంబడిక గావించుకొనిరి. ఐనప్పటికి ఒకమాసమైన తరువాత చేపలు పట్టుకొను విషయమున జపానుతో చేసికొన్న ఒడంబడికను రష్యా మరొక సంవత్సరము పొడిగించెను.

సంఘర్షణలు

1937 సం॥ములో రష్యా సైనికులకును జపాన్ సైనికులకును ఆమూర్ నదియందలి ద్వీపముల స్వామ్యము విషయమై తరుచుగా సంఘర్షణలు జరిగెను. ఆ సంవత్సరం జులైలో రష్యావారు తమ సైనికులను ఆ ద్వీపములనుండి ఉపసంహరించి, సరిహద్దు సమస్యలను సమష్టిగా చర్చించుబడంబడిక నొకదానిని అంగీకరించిరి. ఐనప్పటికి, ఆమాసములోనే జపాన్ చైనాపై దండయాత్ర చేసి నప్పుడు రష్యాలోనికి దాటివచ్చు జపాను సైనికులను జపానువారి ఆజ్ఞాబద్ధులైన మంచుకో సైనికులను తరిమివేయవలెనని రష్యా సైనికులకు నిష్కర్షగా ఉత్తరువులు గావింపబడెనని రష్యా విదేశాంగమంత్రి లిట్వినాఫ్ జపాను రాయబారికి హెచ్చరిక గావించెను. ఆగస్టు మాసములో రష్యావారును చైనావారును దురాక్రమణలను ప్రతిఘటించు ఒడంబడిక చేసికొనిరి. డిసెంబరులో చేపలుపట్టుటవిషయమై రష్యా జపాన్లు గావించుకొన్న ఒడంబడిక మరియొక సంవత్సరము వరకు పొడిగింపబడెను.

టోకియో కార్యవిధానముపై రష్యా ధ్వజము

1938 సం॥ జనవరిలో సుప్రీమ్ సోవియటు సభ మాస్కోలో జరిగెను. ఆసభలో జపాను సామ్రాజ్యతత్త్వవాదుల ఏజంట్లు దుర్మార్గము విషయమైన పదములు ఉపయోగింపబడెను. ఆసంవత్సరం ఏప్రిల్ మాసములో, రష్యావారు చైనాకు సహాయము చేయుచున్నందులకు అసమ్మతి తెల్పుచు జపానువారు పంపిన పత్రమును లిట్వినాఫ్ తిరస్కరించెను. మంచుగుండు సామగ్రి పంపు హక్కు రష్యాకు కలదనియు, రష్యను వాలంటీర్లు చైనా సైన్యములో చేరుటకు ఆటంకములు కలిగించునదేమియు అంతర్జాతీయ న్యాయశాస్త్రములో లేదనియు లిట్వినాఫ్ గారనిరి.

1938 సం॥ జులై 11 తేదీన రష్యా జపాను సైనికులకు తీవ్రమైన సరిహద్దు సంఘర్షణము జరిగెను. ఆగస్టు 10 తేదీ వరకు యుద్ధవిరామ ఒడంబడిక జరుగలేదు. అప్పుడు జరిగిన ఒడంబడికలో తగాదాలాలోనున్న మిట్టలెవరివో తెలిసికొన్ని హద్దులు నిర్ణయించుటకు ఒక కమిషను యేర్పరుపబడెను. 1938 సంవత్సరం నవంబరులో జపాను ఉపమంత్రి హిడేకి టోజో యుద్ధసామగ్రి ఉత్పత్తిచేయు కార్మికులను ఉద్యోగించుచు రెండు రంగములలో అనగా చైనా రష్యాలతో ఏకకాలమున యుద్ధము జరుపుటకు కావలినంత యుద్ధసామగ్రి ఉత్పత్తి చేయవలెనని కోరెను.

రష్యావారును, జపానువారును చేపలు పట్టు విషయమై చేసికొన్న ఒడంబడికను పొడిగింప 1939 సంవత్సరం ఏప్రిల్ వరకు సాధ్యము కాకపోయెను. ఇందుకు సంబంధించిన రాయబారములు అనేక సార్లు వాయిదాపడిన తరువాతనే అది సాధ్యమయ్యెను. ఇది యిట్లుండ మాంచుకో-ఔటర్ మంగోలియా సరిహద్దులో ఫిబ్రవరితో ప్రారంభమైన సంఘర్షణల తీవ్రత హెచ్చరగెను. ఆఖరుకు మండువేసంగిలో టాంకులు, విమానములు, శతఘ్నులు ప్రయోగించి యుద్ధము జరిగెను. జపానువారికి ఓటమి తట్టెను. వారికి 18 వేల జనము నష్టమయ్యెను.

ఐరోపాయుద్ధము ప్రారంభమగుటతో రష్యా-జపాను సంబంధములు స్తిమితపడినట్లు కనబడెను. చేపలుపట్టుటకు సంబంధించిన ఒడంబడిక పొడిగింపబడెను. 1941 సం॥ ఏప్రిలులో రష్యా జపానుదేశములు తాటస్థ్య ఒడంబడిక చేసికొనిరి. ఉభయులలో యెవ్వరికైనా మూడవవారు వచ్చినను తటస్థముగావుండుటకు ఈ ఒడంబడికలో యిద్దరు అంగీకరించిరి. ఈ ఒడంబడిక 5 సంవత్సరములు అమలులో వుండవలెననిన్నీ, అటుతరువాత 1945 సం॥ ఏప్రిల్‌లోపుగా ఎవ్వరు దానిని నిరాకరింపకపోయిన యింకా 5 సంవత్సరములది అమలులో వుండవలెననిన్నీ నిర్దేశింపబడెను. ఈ ఒడంబడికను 1945 సం॥ ఏప్రిల్‌లో రష్యా నిరాకరించెను.

1925 సం॥పు సంధిద్వారా ఉత్తర ఖాళీన్‌లో జపానువారికి కొసంగబడిన నూనె, బొగ్గు సౌకర్యములు 1944 సం॥ మార్చిలో రద్దుచేయబడెను. ఈ సౌకర్యములు యింకా 25 సంవత్సరములు అమలులో నుండవలసియున్నను రష్యావారు వానిని రద్దుచేసిరి. సౌకర్యములను రద్దుచేయు ఒడంబడికలో చేపలు పట్టుకొనుటకు జపానువారి కిచ్చిన సౌకర్యములు యింకా 5 సం॥ల వరకు పొడిగింపబడెను. కాని యుద్ధవ్యూహరచనకు నకు అవసరమను మూడు ప్రాంతములలో పసిఫిక్ యుద్ధము పూర్తి యగువరకు ఈ సౌకర్యములు రద్దుచేయబడినవి. ఒడంబడికను వ్రాయుటలో రష్యామిత్రులు పెసిఫిక్ మహాసముద్రమున సాగించుచున్న యుద్ధప్రక్రియలవల్ల యేర్పడిన పరిస్థితులు విచారింపబడెనని మాస్కో పత్రిక ఇజ్‌వెస్టా వ్రాసెను.

తాటస్థ్య సంధి జరిగిన నాటినుండి దానిని నిరాకరించిన సమయము వరకు జపానువారి సైనిక పరాజయములను, ఆక్రమిత దేశములలో జపానువారు చేయుచున్న దోపిళ్లను రష్యావారు బాహాటముగా ఖండింప జొచ్చిరి. 1944 సం॥ నవంబరు 6 తేదీన గావించిన ఉపన్యాసములో దురాక్రమణకు గడంగిన రాజ్యము జపానే అని మార్షల్ స్టాలిను ప్రకటించెను.

మంచూరియా-సైబీరియా

రష్యన్ జపానుల ప్రయత్నాలు

రష్యా జర్మను యుద్ధములో-మాస్కో నగరము ముట్టడించినప్పుడు రష్యా సరిహద్దు 2000 మైళ్ల పొడుగునా పటాలాలను రష్యా కాపలాఉంచింది. ఆ పటాలములో 1,000,000 మంది ఉండి ఉంటారని అంచనా వేయకమున్నూ జరిగింది. జపానువారున్నూ తమ సరిహద్దున అంతమందినీ ఉంచినారని తెలుస్తున్నది.

ఈ సరిహద్దు కాపలా అమెరికావారికి పరోక్షముగా సహాయము అయింది. ఏమంటే జపానువారు అందరూ సరిహద్దులో ఉండిపోవడమునుంచి అమెరికావారు జపానుగర్భచుసే పట్టుకొన కలిగినారు. ఈమాదిరిగా జరిగిఉండక పోయినట్లయితే జపానుబలము అంతా మిత్రరాజ్యాలవారిని ఎదురుకొని ఉండేది.

ఏప్రిల్ 5 వ తేదీన రష్యావారు జపానుతో చేసుకొన్న నిరాక్రమణ పత్రాన్ని తిరస్కరించినారు. జపానువారు యుద్ధములో తటస్థముగా ఉండకపోవడమే అందుకు కారణము అన్నారు. ఈ మధ్యనే సోవియెట్ పత్రికలు ట్రూమన్ అధ్యక్షుడు చర్చిల్ ప్రధాని ఉద్ఘాటించిన "వారు ణనిరంకుశత్వము" "ప్రజాపీడనము" మొదలయిన జపానువారి చర్యలను తీవ్రముగా ప్రకటించినవి. ఈ విధముగా ఉంటూ ఉంటే జపానువారు రష్యాతో జరిగిన ఒడంబడికలన్నీ 1946 సంవత్సరములో కాని కాలనోముము పట్టనన్నీ అంతవరకున్నూ ఆ ఒడంబడికలకు రష్యావారు కట్టుబడి ఉండవలసి ఉంటేనని తెలియజేస్తున్నారు.

సైబీరియా మంచూరియాలు కొత్త రాష్ట్రములు. కిందటి పదిహేను సంవత్సరాలలోనూ అవి విపరీత వేగముతో ఆగనికములు అయిపోయినవి. 1931 వ సంవత్సరములో జపాను మంచూరియాలో ప్రవేశించింది. అక్కడ దొరికే ఇనుము-బొగ్గు బంగారము-మాంగనీస్ మొదలయిన పదార్థాలను కొల్లగొట్టింది. మంచూరియా భూములు ప్రపంచములో ఉన్న భూములన్నిటిలోనూ సారవంతములు. అక్కడ కావలసిన పదార్థాలను పండించేట్లు చేసి ఆవిధముగా జపాను కొల్లగొట్టింది. ముక్డెన్ పట్టణాన్ని కేంద్రముగా చేసి హార్బిన్, డయిరెన్ పట్టణాలవరకున్నూ పారిశ్రామిక ప్రాంతముగా చేసివేసి వలలాగా రైలుమార్గాలను వేసింది.

అయితే సైబీరియాలో స్టాలిన్ కూడా విరివిగా పేసుగానే పని ప్రారంభించినాడు. పూర్వము ఉన్న ట్రాన్స్ సైబీరియన్ రైలుమార్గానికి ఉత్తరముగా ఇంకొక రైలుమార్గము రష్యావారు వేసినారు. ఈ ప్రాన్యప్రాంత రష్యాను చేతనయినంతవరకూ స్వయం సమృద్ధముచేయడానికి ప్రయత్నాలు చేసినారు. అక్కడ మూసెగనులను కనిపెట్టినారు. పెట్రోలును తీసినారు. బొగ్గుగనులను కనిపెట్టినారు. చేయనగినంతగా ఆప్రాంతాన్ని పారిశ్రామికమచేసినారు. అనేకపట్టణాలను పెంపు చేసినారు. రేవుపట్టణాలను బలయుతములు చేసినారు.

పేపర్ కంట్రోల్

(ఎకానమీ) ఆర్డరు, 1944

పేపరు కంట్రోలు (ఎకానమీ) ఆర్డరు 1944 ను సవరించుటద్వారా జరిగిన ముఖ్యమైన లాభములలో కొన్ని యివి:

(i) సంస్థలు, సంఘాలు మొదలైనవి తమ వార్షిక నివేదికలను, మీటింగుల ఎజెండాలను, ఆయవ్యయ పట్టికలు మొదలైనవాటిని అచ్చువేసుకొనుటకు అవి సంవత్సరమునకు 50 పౌనులవరకు కాగితమును వాడుకోవచ్చును.

(ii) పొడవు 4 అంగుళములకు, వెడల్పు 3½ అంగుళములకు మించకుండా, తేదీ వొకటికి ఒకపేజీ చొప్పున పాకెట్ డైరీలు అచ్చువేసుకొనుటకు అనుమతించబడింది.

(iii) వార్తాపత్రికలకు, మాస, వార, పక్ష పత్రికలకు వర్తించు ఉత్తరువులు తప్ప, పేపరు కంట్రోలు (ఎకానమీ) ఆర్డరు, 1944 లోని నిబంధనలనుంచి చేతి కాగితము మినహాయించబడింది.

కాగితం ధరల కంట్రోలు వుత్తరువు కూడ సవరించబడింది. దీనిప్రకారము, ఏ వివరములు తెల్పకుండా కాగితాన్ని నిలవ దెయ్యడం నేరమవుతుంది.

న్యూ ఢిల్లీలోని ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖవారి ప్రకటన

AAA 424

WANTED COMPOUNDER

A QUALIFIED COMPOUNDER required. Apply with terms to
ANANDA PHARMACY,
Robertsonpet, Masulipatam.

MACHINERY FOR SALE

60 HP Tangees Gas Engine Woodrefuse Plant with tar extractor in good condition.
Apply to:—(Correspondence in English).
S. DORAISAMY & SONS,
Palakarai, Trichinopoly.

ప్రకటన

పాదరక్షలు తయారు చేయుటకు

కావలసిన సోల్ లెదరు, గ్రైండరీ ఆర్టికిల్సు పంపకము ఇప్పుడు ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డిపార్టుమెంటుకు అప్పగింపబడినది. మద్రాసుపట్టణమునందలి పాదరక్షల పారిశ్రామికులు తమకు అవసరమైన సోల్ లెదరు (పాదరక్షల) గ్రైండరీ ఆర్టికిల్సుకు క్రింది సంతకమువారికి దరఖాస్తులు చేసుకోరడమయినది.

ఎ. ఖలీలీ,
ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరు.

ప్రజోపయోగపువస్తువులలో పాదరక్షలు తయారుచేయుటకు కావలసిన సోల్ లెదరు, గ్రైండరీ ఆర్టికిల్సును పొందుటకుగాను దరఖాస్తు ఫారము.

1. తయారుచేయువారి (ఫాబ్రికేటరు) పేరు, అడ్రెసు:
2. తయారుచేయు ప్రజోపయోగపు వస్తువుల పేరు:
3. ఒక నెలకు కావలసిన సోల్ లెదరు, గ్రైండరీ ఆర్టికిల్సు ప్రమాణము, కావలసిన వస్తువుల ప్రమాణము దేని నాధారముచేసుకు లెక్కింపబడినదో ఆ వివరము.
4. ఏ సంవత్సరమున కా సంవత్సరము విడిగా గత రెండుసంవత్సరములలో ఉపయోగించిన సోల్ లెదరు, గ్రైండరీ ఆర్టికిలుల పరుకు వివరము.

పై వివరములు సరైనవని నేను సర్టిఫై చేయుచున్నాను. మేము సర్టిఫై చేయుచున్నాము.

నేను మేము తయారుచేయు వస్తువులు నాచే మాచే అమ్ముబడుటకు అమ్మకపు సందర్భమున మీరు విధింపబడిన ఏ షరతులకైనను బద్ధులమై యుండగలము బద్ధులమై యుండగలము.

పైన 2-వ పేరాలో తెల్పిన వస్తువులను మాత్రమే నేను మేము తయారుచేయగలవాడను వారము.

తేది. తయారుచేయువారి సంతకము.

ఇండస్ట్రీస్ & కామర్సు డైరెక్టరుగారికి,
పోస్టు బాక్సు నెం. 432,
ట్రిప్లికేన్, మదరాసు.

కావలెను

మహారాజావారి సంగీత కళాశాల

లో భరతనాట్యము బోధించుటకు నెల 1కి రు. 50/-ల మీద ఒక ప్రొఫెసరు కావలెను. దరఖాస్తులు క్రింది సంతకమువారుచే 1-9-45 వరకు తీసుకొనబడును. పెట్టుకొనబడిన అభ్యర్థి ప్రైవేటు ట్యూషనులు చెప్పుకొని అనుమతింపబడును. ఇందుకు విజయనగరము అస్టేటు నందు విశేషముగా అవకాశము కలదు.

విజయనగరం ఎస్టేటు, విజయనగరం } సి. ఎ. రామకృష్ణన్, ఎస్టేటు కార్యదర్శి.

సేల్

పరిటాల (కొంత్ తొలూకా)

ము: సబు కోర్టులో
O. S. 12/1 of 1354 F

వాది:—కొప్పర్తికోట గోపాలరావు.
ప్రతివాది:—మాడపాటి సుబ్బయ్య వగైరా.

ఈ నెంబరులో రెండవ ప్రతివాది మాడపాటి లక్ష్మీనరశింహరావు చనిపోయినందున భార్యా ప్రకాశమ్మను కుమారులు నెల్లంకి తాయమ్మ, పబ్బరాజు శ్యామలాంబ అను వారలను L. R. లుగా చేర్చబడి అప్పీలు దాఖలు చేయుటకు 4-9-45 వాయిదా వేయబడినది సదరు తేదీని హాజరయి అప్పీలు దాఖలు చేయవలెను.

శిరస్తాదార్.

టెండరు

**బెంగుళూరులో హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు ఫ్యాక్

టీ

సుఖదాయిని

భారతదేశపు సదదర్శ్య ప్పవిమల

పానీయము

★

ఇండియా టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డుచే ప్రకటితము

IK 196.TG.

ఇండియా టీలలో అతిశ్రేష్ఠము

లిప్టన్స్

. వైట్ లేబల్

TG LTK 80 W

రద్దాసుపరిచునది

క్రియ

గంటలో వీర్యవృద్ధిగ ఘించు ది వ్యౌషధము

పీర్లుప్పుట్టేదార్లు, బెజవాడ

ఆస్క్

ప్రపంచ ఖ్యాతి చెందిన కలపరక్షకు రాలు

సెంచురీ వుడ్ ఇండస్ట్రీస్ కంపెనీ, బెంగుళూరు సిటీ.

సోల్ ఏజంట్లు:

పెప్సర్స్ శ్రీనివాస్ జనరల్ ట్రేడింగ్ కో., 158, బ్రాడ్వే, మద్రాస్.

కాలిమీద పుండ్లచే బాధపడకుడు

జాంబక్ బాధను పోగొట్టి గారడీలాగున మాన్పును.

జాంబక్ బాధను యెట్లా మాన్పినదా, వ్రణములనుంచి రక్తము కారుట యెట్లు పోగొట్టినదా యని మీరాశ్చర్యపోవుదురు. మీరు చేయునట్లా, జాంబక్ బాగుగా రాచి పైన కట్టుకట్టవలెను. జాంబక్‌లోని సమర్పిన మూలికల నూనెలు త్వరగా చర్మములోనికి యింకును. ఈ విధముగా బాధ, మంట త్వరగా తగ్గింపబడును.

ఏజంట్లు:— దాదా & కో., పి. టి. మద్రాసు.



ZAM-BUK

ఇందులో జంతువుల క్రొవ్వుకలియు లేదు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

కావలెను

విశాఖపట్టణం మునిసిపాలిటీ

ఖాయమైన నౌకరీలలో రు 22-2/ 2-40 స్కేలు మీద బిల్లు కలెక్టర్లు కావలెను. రికగ్నైజ్ కాంచిన సెకండరీ స్కూలులో 3-వ ఫారము ప్యాసై నగరు సెక్యూరిటి రు 200/- లున్నూ, తాకట్టు యేమి లేకుండ స్థిరాస్తిమీద గాని స్వంత సెక్యూరిటీమీద గాని అదనముగా రు 1000లు సెక్యూరిటీ యివ్వగలవారే దరఖాస్తులు పెట్టుకొనవలెను. వయస్సు 30 యేండ్లకు మించనవసరము. నిర్ణీతమైన సెక్యూరిటీ యిచ్చిన మౌకరీలు, పైన తెలిసిన యోగ్యతలు లేనివారును, 30 యేండ్లకు మించినవారును పెంషనరీ వుద్యోగస్థులకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. దరఖాస్తులు 20-8-45 తేదీ దాటకుండా చేరునట్లు పంపుకొనవలెను.

(సం) పి. ఎస్. వాసుదేవన్,
కనీసమనర,
విశాఖపట్టణము మునిసిపాలిటి.

పొలసుగంధి లేహ్యము

ఇది శాస్త్రోక్తముగా తయారుచేయబడినది. మచ్చలు, పొక్కలు. గ్రంధులు, కురుపులు. కుష్ఠు. చర్మవ్యాధులు. క్రీళ్లనొప్పులు. సవా మేహము హరించును. 20 తు॥ రు 1-12.

యన్. వి. శాస్త్రి అండ్ కో,
ముప్పవరం, పెరిదేపి పోస్టు. (Via) ఒంగోలు.

బిడ్డలకు రక్షణ

బిడ్డలకు కడుపులో గడగడమనుబాధ, శూల, చేగులు పట్టుకొనిపోవుటకలిగి బాధచే ఏడ్చునప్పుడు చాలామంది తల్లులకు ఏమియు తోచక ఆందోళనపడుదురు. కాని ఆందోళన కవసర మేమి? డాక్టర్లు చెప్పునట్లుగా బిడ్డలకు కలిగేసాధారణపు జబ్బు లన్నింటికి దివ్యౌషధమైన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia వాడుడు. అది బిడ్డకడుపులో చేరుకొని కలిగించుచున్న బాధపోగొట్టి ఆమ్లము (Acid) సమవరచి కడుపు శుభ్రపరిచి సురక్షితముగా బాధ నంతటిని వెంటనే తొలగించును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia బిడ్డయొక్క చేగులను చెల్లగా కదిపి సకాల విరేచనములతో కడుపును శుభ్రపరిచి నూతనమైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఈపాటి బిడ్డబాధచే పోరుపెట్టి యేడ్చిన ఒకటిలేక రెండు టీస్పూనుల ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia యిచ్చు. వెంటనే బాధ అంతాపోయి బిడ్డ యెట్లు హాయిగా ఆడుకొనుచుండునో చూడుడు.

అన్నిమందు దుకాణములలోను, కెమిస్టుల వద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia దొరకును. బిడ్డలకును పెద్దవారికిని అనేక విధములుగా ఉపయోగపడును. ప్రతి సీసాతోను పూర్తివివరములు పంపబడును. నేడే ఒకసీసాను కొని ఇంటిలో వుంచుకొనుడు.

M. 32-V

బర్మా కాంగ్రెసు మహాసభ

తీర్మానములు: కనీస కోర్కెలు

విజయనగరం, ఆగస్టు 4. ఆచార్య రంగాగారి అధ్యక్షతన జూలై 31 న బాపులపాలెం కాంగ్రెసు మహాసభ జరిగినది. (సభా వివరములు 5 తేదీ సంచికలో పడినవి). సభవారు ఈ తీర్మానాలు చేశారు:

ధాన్యం సేకరణ

బర్మాకు క్రమముగ వలసపోవు పరిస్థితులు ఇండియాబర్మా ప్రభుత్వము అంగీకారముపై యేర్పడినంతవరకు ప్రస్తుతము గవర్నమెంటువారు బర్మా కాంగ్రెసుకలకు యిస్తున్న కరువుబత్తెములు యిస్తూఉండవలెను.

కాంగ్రెసుకుల కనేకులకు కరువుబత్తెములు ఆపుచేసినందుకును వారికి, ముఖ్యముగ ఆపెవారికి సకాలములో అందకేయ లేదనిన్ని ఆక్షేపణ తెలియజేయవలెనని.

జీవనోపాధికి ఆధారములేని కుటుంబాలవారికి, బలహీనులకు, పిల్లలకు ఉచిత భోజనశాలలు పెట్టవలెను.

ప్రత్యేకపు కొనుగోలు సౌకర్యములు కలుగజేసి స్వశక్తిని ప్రజలలో అభివృద్ధి జేయుటకు కీచు పరిశ్రమ, ఖద్దరు నూలు వడుకు పరిశ్రమ, వలల పరిశ్రమ మొదలగు పల్లె పరిశ్రమలు ప్రభుత్వము ప్రోత్సహించవలెను.

ముఖ్యముగ కోస్తాప్రాంతములకు వైద్య సౌకర్యములు విరివిగ కలుగజేయవలయును.

కోస్తాలో గల చేనేత పారిశ్రామికులకు, చేనల పనివాండ్రకు సహకార సంస్థలద్వారా రేమను పద్ధతులపై సరిపోవునట్లు నూలుసరఫరా లేర్పాటులు కావించవలెను.

చెరువులు, వాగులు మరమ్మతు చేయించుటకు జమీందారుల అధికారమునకు విడిచిపెట్టక ప్రభుత్వము వెంటనే పూనుకొనవలెను.

ధాన్యసేకరణ విధానములో అరలం బించవలసిన సూత్రములు:—

(1) ప్రతి వైకుంఠకుటుంబము, పంట నోటీసు యియ్యగలయను (2) కుటుంబమునకు, వ్యవసాయ మరుగులకు సరిపడు ధాన్యం మినహాయించ వలయును. (3) ప్రభుత్వ సేకరణకు అవసరమగు ధాన్యంపై ముందుగ ధాన్యం విలువలో నాల్గవవంతు ధనము రైతులకు వడ్డీలేకుండా యివ్వవలయును. (4) మిగతాసొమ్ము నాలుగు వాయిదాలలో పూర్తిగ రైతులకుయిచ్చి వేయవలయును. (5) పంట అంచనా, ధాన్యసేకరణ మొదలగు పనులు స్థానిక రైతు సంస్థల సలహా, సహాయములతో జరుపవలెను.

కిరసనీ నూనె రేషను ఆధీనముజేసి, సరిగా పంపిణీ అయేటట్లు చూడవలెను.

జిల్లాలో సేకరించిన ధాన్యము బియ్యముగ మార్చించక సహకార సంఘముల ద్వారా వాన్యమే ప్రజలకు సరఫరాచేసిన చిట్టు, తవుడు, నూకలు ప్రజలకు మిగులునని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

రక్షణలు

బర్మాకు స్వేచ్ఛగ వలసపోవుటను నిరోధిస్తూ పరిమితం చేయవలెను.

1942 సంవత్సరమునకు ముందు యేయే రాష్ట్రీయులు యెంతెంత మంది బర్మాలో యుండిరో ఆయా దామాషా ప్రకారము మరల వలసపోవునట్లు నిర్ణయించవలెను.

బర్మాకు ఇండియా ప్రభుత్వము ఖైదీయులను పంపదలిస్తే యీ క్రింద మరలకు బర్మా ప్రభుత్వము ఒప్పించవలెను. 1. కనీసపు జీవనోపాధికి సరిపడు గోజు వారి కూలి, కెలసరి జీతముతో, ఉద్యోగములు కలిగించుటకు ప్రభుత్వము హామీ యివ్వవలెను. 2. నిరుద్యోగ భేమా, పని మార్పు ఏర్పాటు జరుగవలెను. 3. ప్రతి వానికి సంవత్సరమున కొకసారి రానుపోను ఉచితంగా పాస్ ఇవ్వవలెను. 4. ప్రతి భారతీయుడును, సంవత్సరమునకు మించి ఒంటరిగా భార్య లేకుండా బర్మాలో పనిచేయుటకు ప్రభుత్వము ఒప్పుకొనకూడదు. అవసరమనుచో బర్మా వోటుకు భార్యా బిడ్డలకు ఉచితంగా పాస్ యివ్వవలెను. (5) బర్మాలో 6 మాసములు పనిచేసి తిరిగి దేశమునకు వచ్చునైనా మరల దలచుచో వానికి ఒక ఉచిత పాసును, 1 నెల కనీసము వేతనమును అదనముగ యిచ్చే రేర్పాటులు ప్రభుత్వము చేయవలెను. వానికి బర్మాలో సంపాదించిన ఆస్తి లేనిపక్షములో అప్పులు పత్రాలు వగైరా బాకీలు బంధించి బర్మాలో ఉండేటట్టుచేయకూడదు. (6) బర్మాలో బాలబాలికలకు ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యగరపుచు వృత్తివిద్య, టెక్నికల్ ట్రెయినింగ్ కేంద్రాలు యేర్పాటుచేయవలయును. 7. నత్తనాలివిధానము ఉండనేకూడదు. 8. పారిశ్రామికులకు రహస్యపు అప్పువిధానము నశింపుజేయాలి. 9. ప్రత్యేక వసతి వైద్యసౌకర్యములు కలిగించునట్లు ప్రభుత్వము పారిశ్రామికులకు హామీ యివ్వవలెను. 10. వర్కర్ల Compensation and payment మొదలగు కూలిదట్టములు వలసపోయిన భారతీయులకు అమలు కావలెను. 11. మరుగదొడ్లను ప్రత్యేకపరచుట, రోడ్లు బంధ్లులా గుట మొదలగునవి భారతీయులు చేయకుండా నిషేధించవలెను. 12. యుద్ధమునకు పూర్వము బర్మాలో భారతీయులకు యేయే వృత్తి పనులలో యెంతెంత అధికారం యుండెడిదో అంతంత నిర్మీతపు పెర్పాటులో ఉద్యోగములు భారతీయ పారిశ్రామికులకు నిల్వచేయ వలయును. 13. వలసపోయిన భారతీయులు వారు సంపాదించుకొన్న వేతనములో కనీసము 10 లు గాని లేక నాల్గవవంతు వేతనము గాని (ఎంత ఆదాయమైనా సరే) భారతీయ సిపాయీలకు నియమించిన నిధి యందువలె, భారతదేశములో గల వారి కుటుంబములకు పంపించే బాధ్యత ప్రభుత్వముది యుండవలయును. 14. ప్రయాణ సౌకర్యములలో ముఖ్యముగ "డెక్కు" ప్రయాణీకులకు ఆహార, ఆరోగ్య, వసతి యేర్పాటులు పీడలలో అధికముగ ప్రభుత్వము కలిగించవలెను. 15. వలసపోయే భారతీయులకు బర్మాలో గల శాసనసభలలోను, పరిషత్తులు వర్గములలోను ప్రత్యేక ప్రాతినిధ్యము రాజకీయ హక్కులతో పాటు యుండవలయును. ముఖ్యముగ వలసపోయిన భారతీయుల బాగోగులు చూచుటకు ఒక ప్రత్యేక మంత్రిత్వము కూడ నెలకొల్పవలెను.

కాకినాడ పురపాలక సంఘం

నివేదికపై కలెక్టరు నమోదు

అనారోగ్యం-అశుచి-అసౌకర్యం

కాకినాడ, ఆగస్టు 6: కాకినాడ పురపాలకసంఘ 1944-45 పరిపాలనా నివేదికపై జిల్లా కలెక్టరు యీదినంగా నమోదుచేసి సర్కారువారికి పంపారు.

లోగడ మ్యునిసిపల్ కౌన్సిల్ 1944 మే 23 న రద్దుకాబడినది. అదిమొదలు, 1945 మే 31 న కొత్త కౌన్సిలు ఏర్పడే వరకూ స్పెషల్ ఆఫీసరు పరిపాలించాడు. ఈ అధికారిన్ని, ఆయన నిబ్బందియున్ను మిలిటరికి సరుపాయాలు చేయడంలో బాగా తోడ్పడినారు. ఈ మ్యునిసిపాలిటీలో ఉన్న ఒక్క రహదారి బంగారా వచ్చిపోయే ఆఫీసర్లకు ఇతరులకు చాలటం లేదు. సమీకబంగళా వెంటనే అవసరము.

రోడ్లు

రోడ్డు మిలిటరికి గవర్నమెంటువారు చాలా రోడ్లు అప్పగించినారు గా ఉన్నవి. సర్కారువారు సంజూరుచేసిన రు 75 వేలకంటె ఈ పాలుకు రు. 45,150 లు మాత్రం వెచ్చించి మరమ్మతులు చేస్తున్నారు.

చదువు

నిరుడు 3519 మందికి ఈ పాలున 3538 మంది విద్యాభ్యాసంచేశారు. అందులోను ఆడపిల్లలు తగ్గిపోయారు. మగపిల్లలసంఖ్య హెచ్చింది.

ఆరోగ్యం

నిరుటికన్న యీ పాలు శిసుమరణాలు హెచ్చు. మశూచి చావులు హెచ్చు. వ్యాధినివారణకు ఇంకా పనిచేయవలసినది.

శుచి శుభ్రతలు

వీధులలోని చెత్త, చెదారము తీసివేయించడానికి ఎక్కువ మోటరులారీలు కొనవలెను. గల్లీలలోను, రోడ్లపక్కన సందులలోను మురికినీటి కాలువలు బాగు లేవు. శుభ్రతేవాటు చెప్ప నక్కర్లేదు.

మరుగుదొడ్లు

సర్కారువారి సలహాల ప్రకారము యీ విషయమై తగ్గ ప్రయత్నం జరగ లేదు. కమిషనరు యీదును గూర్చి హెచ్చుశ్రద్ధ వెచ్చాలి.

బస్-ప్రయాణీకులు

బస్సు స్టాండులలో ప్రయాణీకులకు సౌకర్యాలు లేవు. వెంటనే ఇందును గూర్చి పూనుకోవలెను.

కూరల బజారు

కూరలు అమ్మే బజారు గలీజుగా ఉన్నది. వెంటనే చూడ వలసాలి.

ఆక్రమణలు

రోడ్డు సరిహద్దు ఆక్రమణలను సరిచేసి సర్కారు చెప్పినట్లు చేయలేదు. ఇలాటివి 1516 అని కమిషనరు చెప్పినా నిజానికి 1615 ఉన్నవి.

ఉత్తర విశాఖ హరిజన సభ

శ్రీకాకుళం, ఆగస్టు 7: ఉత్తర విశాఖ జిల్లా హరిజన మహాసభ దుర్లభి సాహుగారి అధ్యక్షతను 5 న జరిగినది. తెంబకనకయ్య, గుత్తాన్నెల్లి నారాయణ, కర్ణిక పైరాగి, కురమాన పాపారావు, జేవిడ్ కైటన్ గారలు హరిజనాభివృద్ధిగురించి ఉపన్యాసాలు చేశారు.

బర్మా కాంగ్రెసుకుల భత్యములు సకాలంలో ప్రభుత్వంవారు ఇప్పించాలని, బంజరు, పోరంబోకు భూములు హరిజనులకు యిప్పించాలనిన్నీ, జిల్లా కాంగ్రెసువారు హరిజనులకు నిర్మాణకార్యక్రమ కేంద్రమును ఏర్పాటు చేయవలెననిన్నీ సభవారు కోరుతూ తీర్మానించారు.

మొసలికంటి తిరుమలరావుగారి నిరాకరణ

[ఆంధ్రపత్రిక నిడదవోలు విలేఖరి మొసలికంటి తిరుమలరావుగారిని జూలై 30 న రైలుస్టేషన్‌లో కలసికొని ప్రశ్నలడిగి వ్రాసి పంపినది ఆగస్టు 1 సంచికలో ప్రచురించినాము. (అందును గూర్చి సవిమర్శగా మాకు లేఖలు వచ్చినవిగాని ప్రచురించని కారణము సుగ్రాహ్యము). తిరుమలరావుగారు మా విలేఖరి వ్రాతయొక్క సత్యేమును శంకిస్తూ మాకు వ్రాసినారు. వారి లేఖయు...అందుకు మా విలేఖరి పంపిన ప్రశ్నకు తత్తరమున్నూ ఇచట ముద్రిస్తున్నాము. మేము మొదట ప్రచురించిన వార్త విషయమై మేము నొచ్చుకొనేది ఏమీలేదు. దాని యథార్థ్యము రూఢి. తిరుమలరావుగారు "పత్రికలకు ప్రచట వార్థము స్టేటుమెంటు" ఇచ్చినట్లు మేము వార్తలో ఎచటను పేర్కొనలేదు. తిరుమలరావుగారు మదరాసు కాంగ్రెసు పార్టీ నాయకత్వవిషయమై మాట్లాడుటకు తగినంతజ్ఞానము అధికారము ఉన్నవారం దేనిహక్కా అన్నది పూర్తిగా వారికి సంబంధించినవిషయము. నిపిదపోలు వెంకట్రావుగారు, వారికి మిత్రుడుగా కనిపించినారో విలేఖరిగా కనిపించినారో, అన్నది వారికి తెలియవలసిన విషయమే. మేము మాత్రం మా విలేఖరి వార్తనే ప్రచురించాము. కాబట్టి పత్రికా నిర్వహణ, పరిశీలన ప్రచురణలలో మేమిూ సందర్భమునకనీస ధర్మమే సెరవేర్చినామని పాఠకులు గ్రహింతురుగాక. (ఆం. ప. సం.)]

మొసలికంటి తిరుమలరావుగారు మా కాకినాడ విలేఖరి ద్వారా ఆగస్టు 2 న (మా కిచట 5 సాయంత్రం చేరినది) యీ స్టేట్‌మెంటు పంపించారు:

"ది 1-8-45 తేదీ ఆంధ్రపత్రికలో మీ నిడదవోలు విలేఖరిచే నా తాత్పర్య వాక్యములుగా ప్రకటింపబడిన వార్తను చూచి ఆశ్చర్యమును చెందితిని. నిపిదవోలులో ఆంధ్రపత్రిక విలేఖరి ఎవరూ నన్ను కలుసుకోలేదు. చిరకాలం నాకు మిత్రుడుగా నున్న శ్రీ నిపిదవోలు వెంకట్రావుగారు యథాప్రకారంగా కనుపించినారు. ఆయన ఆంధ్రపత్రిక విలేఖరనిగాని, పత్రికా ప్రకటనార్థమై తాను ఇంటర్వ్యూ కోరుచున్నట్లుగాని నాకు తెలిపినట్లు తెలియదు.

"ప్రకటన అంశములు సరియైనవి కావు. నాకు చాల అన్యాయము చేయుచున్నవి. మదరాసు కాంగ్రెసు పార్టీ నాయకత్వ విషయమై పార్టీ సభ్యులమధ్య జరుగుచున్న విషయముల గురించి మాట్లాడుటకు నాకు తగినంతజ్ఞానమూ లేదు. అధికారమూ లేదు. నే నా పార్టీలో మెంబరునైనాగాను. ఏ వ్యక్తులు ఎవరి నాయకత్వమును మద్దతు చేయుచున్నారో కూడా నాకు రూఢిగ తెలియదు. అట్టి సందర్భంలో మీ విలేఖరి వ్రాసిన విషయములు ఆయన ఊహామీద ఆధారపడి యున్నవని నేను నిస్సందేహముగ చెప్పగలను. ఈ పార్టీ నాయకత్వ ఎన్నికలలో నాకెట్టి సంబంధమూ లేదు. నేను పత్రికలకు ప్రకటనార్థము స్టేటుమెంటు యిచ్చుట మరియు అసందర్భము. ఈ మాత్రపు ఔచిత్యమునైనా వెంకట్రావుగారు గ్రహించలేకపోయిరి.

"రెండవ విషయంలో పట్టాభిగారి ఉపన్యాసం గురించిన అభిప్రాయం-వెంకట్రావుగారి అభిప్రాయం నాదిగా ప్రకటించుట ఆయన సాహసం. ఇట్టి అప్రస్తుతము, అనవసర వ్రాతలవల్ల నామిత్రులలో నాపై అపోహలు కల్పించుట జరుగును. కాని దేశమున కేమీ ఉపకారి కాదు. పత్రికాధిపతులైనను యిట్టి వార్త విషయమై కొంచెము బాధరూకత వహించి, సంబంధించినవారికి ముందు తెలిపి ప్రకటించుట కనీస ధర్మము."

నా నిడదవోలు విలేఖరి ఆగస్టు 8 న వైలేఖకు జవాబుగా యిట్లు తెలుపుచున్నారు:

చాలాకాలముగా 30 సంవత్సరముల నుండి ఆంధ్రపత్రికా ప్రపంచముతో సంబంధము కలిగియుండిన నన్ను పత్రికావిలేఖరిగా నెరుగనని చిరకాల మిత్రుడు తిరుమలరావు వ్రాయుట విచారకరము.

తిరుమలరావుగారిని నాకును జరిగిన సంభాషణలోని ప్రతి విషయమును నే నాయన పంపినమీదట వచ్చిన సమాధానములేగాని, ఆతడు స్వయముగా చెప్పినవి కావనియు...సుపనిచేస్తూ యీ యింటర్వ్యూ వ్యాత్తిఅంతా నాజేసి మనవి చేస్తున్నాను...

తిరుమలరావుగారు ఇపుడు ఏరోకంగారుపడి ఆ వ్యాఖ్యలనంతా నామీద వేయడం నే నేమనకోవలెనో తెలియకున్నది.

తిరుమలరావుగారు తమ స్టేటుమెంటులో "ప్రకటితాంశములు సరియైనవి కావు...నిస్సందేహముగా చెప్పగలను అని వ్రాసియున్నారు."...వారిమీద తన కుపకారము కలుగుటకు బదులుగా ప్రజలలో నీరసము వ్యాప్తి అంగీకరించని ప్రజానాయకునకు అభిప్రాయము కలుగుటకు సాధకాశ మేర్పడునని మనవిచేస్తున్నాను.

మదరాసు రేడియో

ఆగస్టు 12 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30. మ॥ 2-10 వేలూరు యం. రామమూర్తి. ఉ॥ 9-0 "కృష్ణన్ తూదు" తమిళ నాటిక. మ॥ 1-0; రా॥ 8-0 పెరున్‌దేవి. మ॥ 2-30 పి. బి. ఆర్. వాద్యగోష్ఠి. మ॥ 3-0 యం. రాజగోపాలన్. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 8-45 వి. టి. రాజప్ప (ఫిడేలు) సా॥ 7-25 శ్రోతల పరిచయం. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥5-0 టి. రంగస్వామి (వీణ) సా॥6-0 యస్. ఎ. రామకృష్ణన్. రా॥ 8-0 టి. యస్. రాజరత్నంపిళ్లై (గాత్రం) రా॥10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 10:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెద్దనిపప్పు డిలా ఆకీమువెం 79-0-0. 80-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం స్థాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు. 165-0-0 పెంకాడనూనె 38 పౌనుగం డబ్బా 1-కి 21-4-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడావేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంది స్థాకులేదు రత్నెరు: కాన్పూరు 52-6-1 53-0-4

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (బిల్లరవర) 53-8 0 పెల్లా బంగారు తులం 77 2-0. వీమవెండి తులము 100-కి (రెడి) 136 0 0 తులం వెండి 1-కి 1-6 6

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- రం. 20కి కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొల్సిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, ఆగస్టు 9:

వెండి వ్యాపారం మందంగా నుండూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి రర నేటి రర

హాజరు	25½	25½
వాయిదా	25½	25½

బంగారు

నున్నితమైన బంగారుకడ్డీలు పౌన్సు 1-కి హాజరు పౌ. 8-12-3 పౌ 8-12-3

గొప్పతరాలు! గ్రాతపోకడ!!

నవరత్న బంగారు — కావలసినప్పుడు, పొడ్డు చేసుకోవచ్చును.

ఉంగరములు

ఇది బంగారు గట్టుకేసినది కాదు లోపల రోహాపు కడ్డీమీద బంగారు లేపు తొడగబడి యుంది. కొద్ది ఖరీదుకే ఎక్కువ గౌరవము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.



వి. పి. కార్డు రూ. 0-10-0.

టి.సి. నాగలింగప్ప & కో

280. వాల్‌టాక్సు రోడ్.

పి. టి. మద్రాసు

ఏజంట్లు:— శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

గాంధి జోస్యాలు

దివ్యశక్తి గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జపమహిమ రకరకి అదృష్ట యంత్రం. రు. 3. జాతకనకలు. లేక జాతక ప్రాయకాలం వ్రాసి తెలుపవలెను.

హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M.

జాతకఫలములు

జననతేది, జన్మకాలఘడియలుగాని, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలుగాని పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము. సంతానము ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకు గాని, 1 సం॥ వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును.

మేనేజరు, శ్రీ ఆంధ్రజ్యోతిషాలయం, గోపాలపురము.

(దయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ఒక అద్భుత సృష్టి

మాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మాజిక్, పెన్సిలిజం శక్తిగల్ల తయారించింది. దీనిమందున్నవారెవరుగాని ఎంత గుప్తాన్యాయియిన అభిప్రాయమైనా సాధించగలరు. ఇది మిత్రు అపాయమునుంచి గాని, అనారోగ్యంనుంచి గాని కాపాడును. దుష్టగ్రహదోషం తగలదు. ఈ ఉంగరం ధరించినవారికి పురుషులుగాని, స్త్రీలుగాని ఎంతటిగర్విష్ఠులుగాని, కఠినహృదయులుగాని మిక్కిలి విధేయులై యుంటారు. అంతే కాదు, వీరికడకోరుం వారికి గుర్తుగా ఉంటుంది. మీరు ప్రణయంలో, వ్యవహారంలో, నౌకరీలో విజయంపొంది కావలసినంత డబ్బు చేస్తారు. కొద్దిలో చెప్పాలంటే ఇది మీకు అంగరక్షకు. ఒకమారు ఉపయోగించి తొలిరాత్రే ఫలితాలను చూడండి.

వెల రు. 2-4-0, పోస్టేజి అ. 12 (అన్యగా బుకులైనచో మరల ధర వాపసు).

Prof. J. P. GUPTA,
7(2-57) Beat No. 39/5, KOLLORE

స్త్రీలపాలిటి చింతామణి

అనసూయ - విమల

అనసూయ:—విమలా! వారముగోజులనుంచి నీలో యేదో మార్పు వచ్చింది. ఏం కారణం? ఇపుడు ముఖం కళకళలాడుతూ నవ్వుతున్నదే.

విమల:—అవునే అనసూయా! ఇపుడు మాయింట్లో అన్నం వేళకు, రగడ, రద్దీ లేకుండా వున్నది. మొన్న బెజవాడ పుస్తకాలతుపోయి మా వారు

సుస్సీస్ చారు పొడి, సాంబార్ పొడి, అన్నంలో పొడి

కొని తెచ్చారు. అవి వాడుకుంటే, మా వారు అన్నం మందు అల్లరి చేయకుండా కడుపునిండా భోంచేసి వెళుతున్నారు.

అనసూయ:—వీటిసంగతి మన పక్కవీధిలో కమల గూడ చెప్పింది. అయినే నిజమే నన్నమాట.

విమల:—అంటులో, వాటిని ఆచారవంతులైన బ్రాహ్మణులచేత చేయిస్తారట.

అనసూయ! నెపితే నమ్మవుకాని, యింతిరుచిగా యింతమంచివాసనగా వుంటవే అవి.

అనసూయ:—అయితే అవి కాలాలంటె దొరకవు? వ్రాసి చెప్పించుకోవాలి?

విమల:—

సుస్సీస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
గాంధీనగరం, బెజవాడ.

ఉపవర్తకారకము

మాల్టోఫుడ్

త్రాగుడు

బెస్ట్ అండ్ కంపెనీ, లిమిటెడ్., పోస్టు బాక్సు ౦ మద్రాసు.